నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
ఆదివారం | ఏప్రిల్ 28, 2024 | www.navatelangana.com

ఆడకూతురు పెండ్లికి ఆర్థిక సాయం

నవ తెలంగాణ- రాజాపూర్



రాజాపూర్ మండల కేంద్రంలో దాసరి నిరంజన్ కూతురు అనిత వివాహానికి 10 వేలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అంది ంచిన బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు రచ మల్ల యాదగిరి, విజయ్ కుమార్, లింగం, నజీమ్, నవీన్, సురేష్ బీఆర్ఎస్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయి యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ- రాజాపూర్

పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి రేపు రాజాపూర్ మండలకేంద్రంలోగల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 10:00 గంటలకు ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంధ్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ,రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ కొత్తకాపు శివసేన రెడ్డి హజరుకానున్నట్టు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జటావత్ వెంకట్ నాయక్ పిలుపునిచ్చారు.రాజాపూర్ మండలపరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ రావాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జటావత్ వెంకట్ నాయక్ పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ రాజ్యంలో కరెంటు కోతలు

- భారాసా అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో
- భారీగా తరలివచ్చిన జనం
- ప్రవీణ్ కుమార్‌ను పార్లమెంటుకు పంపాల్సిన బాధ్యత మనదే

నవతెలంగాణ-నాగర్ కర్నూల్ రూరల్ /కందనూలు

జిల్లా కేంద్రంలో నిర్వహించిన భారాస రోడ్ షోకు, అన్ని ప్రాంతాల నుంచి భారీగా జనం తరలివచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక బస్టాండ్ కార్నర్ పాయింట్ వద్ద కేసీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మోసం చేసిందని, ప్రజలు ఇప్పటికే ఆలోచనలో పడ్డారని అన్నారు. ప్రజలను ఉద్దేశించి, రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదని, ప్రజల సొమ్మును రైతులకు ఇవ్వడానికి వచ్చిన కష్టమంటని, రైతులంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అంత చులకన ఎందుకు అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో రైతులకు సాగునీరు, గ్రామాలలోని ప్రజలకు తాగునీరు (మిషన్ భగీరథ మంచినీళ్లు) ప్రతిఇంటికి వచ్చాయని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల్లో తాగునీటి కోసం మహిళలు నీల ట్యాంకర్ల కోసం ఎదురుచూసే రోజులు మళ్లీ వచ్చాయని విమర్శించారు. తమ ప్రభుత్వంలో కరెంటు 24 గంటలు కనురెప్పవాల్సినంత సమయం కోత లేకుండా అందించమని, కాంగ్రెస్ ప్రభుత్వం రోజుకు పది సార్లు కరెంటు పోవడం జరుగుతుందని, ఇదేం పాలనని ఎద్దేవా చేశారు. పాలన చేతకాని వాళ్లకు అధికారం ఇస్తే ఇలాగే ఉంటుందని అన్నారు.







ఆర్ఎస్ ప్రవీణ్ గురించి మాట్లాడుతూ : నాగర్ కర్నూల్ పార్లమెంట్ భారాసా అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చాలా కమిట్మెంట్ కలిగిన వ్యక్తిని, తమ ప్రభుత్వంలో గురుకుల కార్యదర్శిగా ఉండి, బడుగు బలహీన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి, ఐఐటీలకు,ఢిల్లీ యూనివర్సిటీలకు, ఎంబీబీఎస్, ఐఏఎస్, పైలెట్స్, నౌకాయాణంలలో సీట్లు సంపాదించగలిగిన కమిట్మెంట్ గల ఆఫీసర్ అని ప్రశంసించారు. అలాంటి వ్యక్తికి మీరు ఓటు వేసి గెలిపిస్తే నాగర్ కర్నూల్ ప్రాంత అభివృద్ధికి, ప్రజలకు ఉన్న సమస్యలను తీర్చే ఆశయం కలవాడని అతనికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. గొప్ప హెూదా గల ఆఫీసర్ గా ఉన్న, పదవికి రాజీనామా చేసి ప్రజలకు సేవ చేయాలనే ధృడ సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చాడని పేర్కొన్నారు. మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నాగర్ కర్నూల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిని ఎంపీగా గెలిపిస్తే ముఖ్యమంత్రి మెడలు వంచి ప్రవీణ్ కుమార్ నిధులు తెస్తారని చెప్పారు.

బీజేపీ గురించి మాట్లాడుతూ : భారతీయ జనతా పార్టీ తెలంగాణకు అక్కరకు రాని చుట్టం లాంటిదని పేర్కొన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొత్త జిల్లాలకు నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని కేంద్రానికి 100 ఉత్తరాలు రాసినానని, అయినా మోదీ స్పందించలేదని విమర్శించారు. పొరపాటున బిజెపికి ఓటు వేస్తే వ్యవసాయ బావుల కరెంటు మోటార్లకు మీటర్లు పెడతారని చెప్పారు. రేపటి నుంచి గ్రామాలలో చర్చ పెట్టి బీఆర్ఎస్ కు ఓటు వేసేలా ఓటర్లను చైతన్య పరచాలని కోరారు. ప్రవీణ్ కుమార్ ను గెలిపిస్తే మన ప్రాంత హక్కులను కాపాడు కుంటామని చెప్పారు. గురుకుల కార్యదర్శిగా పాఠశాలలను అంతర్జాతీయ స్థాయికి సమానంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఒక లక్ష్యం కోసం పనిచేసే వ్యక్తి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని, అలాంటి వ్యక్తులను పార్లమెంట్కు పంపాల్సిన బాధ్యత మనదే అని చెప్పారు. ప్రవీణ్ లాంటి అరుదైన వ్యక్తులు రాజకీయాల్లో మరొకరు దొరకరు తప్పకుండా గెలిపించి పార్లమెంటుకు పంపండి అని కోరారు. బీఆర్ఎస్ లౌకికవాద పార్టీని, మతతత్వ బిజెపి పార్టీకి ఓటు వేయొద్దని కోరారు. ముఖ్యమంత్రి హెూదాలో రేవంత్ రెడ్డి భాష గర్హనీయమని విమర్శి ంచారు. ఓ మాజీ ముఖ్యమంత్రి అయిన తనను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కండ్లు పీకుతా, గోటిలాడుతానడం సమంజసమేనా అని ప్రశ్నించారు. ఈ రోడ్ షోలో మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజ్, జైపాల్ యాదవ్, బీరం హర్షవర్ధన్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





ఎస్సీ,ఎస్టీ బాధితులకు ఆర్థిక సాయం అందించండి

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కురుమయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లెల మాణిక్యం రాజు



నవతెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ రాష్టంలో గత మూడు సంవత్సరాలుగా భూస్వాముల చేతుల్లో అత్యాచారాల గురైన బాధితులకు ఆర్థిక సాయం రావడం లేదని, వెంటనే బాధితులకు ఆర్థిక సాయం అందించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కురుమయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లెల మాణిక్యం రాజు, నాగనిగళ్ళ బాలపీరు నాయకులు డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాదులోఎస్సీ,ఎస్సీ అట్రాసిటీ బాధితులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు లక్ష్మీనారాయణకి మహబూబ్ నగర్ కేవీపీఎస్ జిల్లా కమిటీ తరపున వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో గత మూడు సంవత్సరాల నుంచి అగ్రకుల భూస్వాములు, ఆధిపత్య కులాల చేతిలో, దాడులు హత్యలు అత్యాచారాలు కుల దూషణలకు గురైన ఎస్సీ, ఎస్టీ బాధితులకు ఇంతవరకు ఆర్థిక సాయం రాలేదని వారు కమిషన్ సభ్యుల దృష్టికి తెచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 2022 సంవత్సరంలో 28 మందికి, 2023 సంవత్సరంలో 52 మందికి, 2024 సంవత్సరం లో జనవరి నాటికి పదిమందికి మొత్తం 90 మందికి గత మూడు సంవత్సరాల నుంచి ఆర్థిక సాయం రాక బాధితులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని తెలిపారు. చట్ట ప్రకారం ఎఫ్ఆర్ అయిన తర్వాత 25 శాతం 30 రోజుల్లో ఇవ్వా లన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల పట్ల చిన్నచూపు చూస్తు న్నారు. జిల్లా యంత్రాంగం కూడా సకాలంలో ప్రభుత్వాలకు నివేదికలు పంపకపోవడం వల్ల కూడా జాప్యం జరుగుతుందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ తరపున జోక్యం చేసుకొని బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు.

బీజేపీని ఓడించండి : సీఐటీయూ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

బీజేపీని ఓడించాలని సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ ,జిల్లా కార్యదర్శి నల్లవెళ్లి కురుమూర్తి, జిల్లా నాయకులు రాజ్ కుమార్, ముక్తార్ ఖాన్‌లు అన్నారు.శనివారం సీపీఐ(ఎం) మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ప్రచురించిన కార్మిక వ్యతిరేక మతోన్మాద బీజేపీని ఓడించండి అనే బుక్‌లెట్‌ను సీఐటీయూ జిల్లా కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో కార్మిక చట్టాలను యాజమాన్యాలకి అనుకూలంగా మార్చారన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా తెచ్చి, కార్మిక హక్కులను హరించారన్నారు. రోజుకు 178 రూపాయలు కనీస వేతనం ఉండాలని నిర్ణయించారన్నారు. ఇది ముమ్మాటికి కార్మిక వర్గాన్ని అన్యాయం చేయడమేనని వారు విమ ర్శించారు. దేశ సంపదను మతోన్మాద కార్పోరేట్లకు కట్టబెట్టారన్నారు. ఆధాని, అంబానీలకు దేశ సంపాద మొత్తము దోచిపెడుతున్నారని,సంపదను సృష్టించే కార్మిక వర్గానికి కన్నీళ్లు మిగిల్చారని ఆరోపించారు.కనీస వేతనాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదని ,పిఎఫ్ ను సైతం షేర్ మార్కెట్లో పెట్టడం అన్యాయమన్నారు. ఇంకోవైపున ఎనిమిది గంటల పనిని 12 గంట లకు పెంచబోతున్నారన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే అమలు పరుస్తున్నారన్నారు. 1886లో సాధించుకున్న ఎనిమిది గంటల పనిని నిర్వీర్యపరిచారన్నారు. అందుకే బీజేపీని ఓడించాలని సీఐటీయూ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో బీజేపీని ఓడించండి కార్మిక హక్కులను రాజ్యాంగాన్ని రక్షించండి అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



నవతెలంగాణ - బాలానగర్

వచ్చేనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో ఐకమాండ్ నియ మించిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంధ్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండల పరిధిలోని గుండ్లపట్ల పల్లె,అగ్రహారం పొట్లపల్లి, కల్లేపల్లి, నాన్‌చెరువుతండ, ఈదుగానిపల్లి, మల్లెపల్లిమాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట ఉమ్మడి మండలం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రఘువీర్ రెడ్డి,ఇంచార్జ్ ఆది రమణారెడ్డి,కత్తెర కృష్ణయ్య యాదవ్ ,మల్లేపల్లి అశోక్ ఉన్నారు.

29న నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ స్థాయి సమావేశం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ- వనపర్తి



నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో 29న సోమ వారం సీపీఐ(ఎం) విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి. ఎం,డి జబ్బార్ శనివారం ఒక ప్రకటన లో కోరారు.ఈ సమా వేశానికి ముఖ్య అతిథులు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య జాన్ వెస్లీ పాల్గొంటారని తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గంలోని వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగుళాంబగద్వాల జిల్లాలకు చెందిన సీపీఐ(ఎం) నాయకులు, పార్టీ సభ్యులు,కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావే శానికి నాయకులు, కార్యకర్తలు అందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.

పాలమూరును గోస పెట్టి ముసలి కన్నీరు ఎందుకు? :ఎమ్మెల్యే యెన్నం



నవ తెలంగాణ మహబూబ్ నగర్

పాలమూరును గోస పెట్టి ఇప్పుడు ముసలి కన్నీరు ఎందుకు కారుస్తున్నావు అని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గ ప్రశ్నించారు. శనివారం మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలమూరు తెలంగాణ ఉద్యమాన్ని బ్రతికించడమే కాదు కెసిఆర్ కు రాజకీయ బిక్ష కూడా పెట్టిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి అయినటువంటి కేసీఆర్ తనకు బిక్ష పెట్టిన పాలమూరును తుంగలో తొక్కి, పాతిక లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పాలమూరు రంగారెడ్డి ని నిర్వీర్యం చేసి, కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు పెట్టి మొదటి ద్రోహం చేశారని ఆయన మండిపడ్డారు. ఏ కృష్ణ నది నీరు కోసం అయితే ఉద్యమాలు జరిగాయో, ఏ పోతిరెడ్డిపాడు కోసం పాలమూరు ప్రజలు గొంతెత్తి తెలంగాణ రాష్ట్ర రైతులు నష్టపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారో వాటన్నింటిని కాదని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తో కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడి మన పాలమూరు ప్రజలను నిలువునా మోసం చేశారని అని ఆయన అన్నారు. 93 వేల క్యూసెక్కుల నీటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పోతిరెడ్డిపాడు నుంచి దొంగచాటుగా దోచుకు పోతుంటే జగన్మోహన్ రెడ్డి తో చీకటి ఒప్పందం కుదుర్చుకుని ఆంధ్రప్రదేశ్ లోని ఎంపి సీట్ల కోసం లాలూచీ పడి టిఆర్ఎస్ పార్టీ ని బిఆర్ఎస్ గా మార్చింది కేసిఆర్ స్వార్ధం కాదా అని ఆయన ప్రశ్నించారు. భిక్ష పెట్టిన పాలమూరును సస్యశ్యామలం చేస్తా, వేలకోద్దీ కంపెనీలు తెచ్చి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తా అని కాకమ్మ కబుర్లు చెప్పి పది సంవత్సరాల కాలంలో ఒక్క సాగునీరు ప్రాజెక్టు పూర్తి చేయలేదనీ, పట్టుమని పది కంపెనీలు కూడా పాలమూరుకు తేలేదు కానీ, తన సొంత జిల్లా అయినా మెదక్ కు మాత్రం వందల కొద్ది కంపెనీలను తెచ్చి అక్కడ అభివృద్ధి చేయడం జరిగింది ఆయన స్పష్టం చేశారు. అందుకే మన పాలమూరు ఓటర్లు చాలా విజ్ఞత తోటి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా 14 సీట్లకు గాను 12 సీట్లను ఇచ్చి ముఖ్యమంత్రి స్థానంలో మన పాలమూరు బిడ్డ గౌరవనీయులు రేవంత్ రెడ్డి గారిని కూర్చోబెట్టారని ఆయన చెప్పారు. పాలమూరు పర్యటనలో నిన్న రుణమాఫీని గురించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని కేసిఆర్ అంటే హాస్యాస్పదంగా ఉందన్నారు.నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 ఎన్నికల వాగ్దానం లో ఏక కాలంలో లక్ష రుణమాఫీ చేస్తా అని వాగ్దానం చేసి రెండు సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ, ప్రజలు , రైతులు పోరాటం చేస్తే కానీ రెండు సంవత్సరాల తర్వాత మొదటి విడతగా కేవలం 25 వేలు లోపు రైతు రుణం కలిగన 3 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసిన చరిత్ర మీదని ఆయన ఎద్దేవా చేశారు. ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించి విధ్వంసం చేశారని, వేల కోట్ల అప్పులను చేసి ఆర్థిక వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేశారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారాల్లోకి వచ్చి ఐదు నెలల కాలం కూడా పూర్తికాకుండానే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం అని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని ఆయన ధీమా స్పష్టం చేశారు.ఉద్యోగులకు ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు ఇచ్చిన చరిత్ర మాది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, ఎన్‌పి వెంకటేష్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, ఐఎన్‌టియు సి రాములు,లక్ష్మణ్ యాదవ్, ఏర్పుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ ఎంసెట్ పరీక్ష విజయవంతం



నవతెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రెండు రోజులపాటు జరిగిన మోడల్ ఎంసెట్ అగ్రికల్చర్, ఇంజనీరింగ్ ఆన్‌లైన్‌లో పరీక్షలు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు.వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఎంసెట్ రాసే విద్యార్థులకు ఇదొక మోడల్ అని తెలిపారు. ఈ పరీక్ష ఉదయం మధ్యాహ్నం రెండు బ్యాచులుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల్లో దాగివున్న భయాన్ని పోగొట్టడానికి ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు దాదాపుగా 350 మంది పాల్గొన్నారు గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం మోడల్ ఆన్‌లైన్ పరీక్ష రాయడానికి ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ఇలాంటి పరీక్షలు మరెన్నో నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈనెల 30వ తేదీన మోడల్ నీట్ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నందు, శ్రీనాథ్,రాధిక,రమాదేవి,సరిత,మల్లేష్,ఈశ్వర్,మొగిలి పాల్గొన్నారు.

మనువాదం మనకొద్దు : ప్రొఫెసర్లు ,మేధావులు

నవతెలంగాణ- మహబూబ్ నగర్

మనువాదం మనకొద్దు.. మానవనియ సమాజం నిర్మిద్దామని, భారతదేశంలోని 18వ పార్లమెంట్ లో బిజెపి పార్టీ 400 సీట్లు సాధించి భారత దేశంలో మనువాద సిద్ధాంతం తీసుకు వస్తామన్న దానిపై ప్రొఫెసర్లు మేధావులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఎంబీసీ మైదానంలో భారత రాజ్యాంగం పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని రక్షించుకుందాం దేశాన్ని కాపాడుకుందాం అంశంపై భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఎస్ఎం ఖలీల్ అనిఫ్ అహ్మద్ అధ్యక్షత వహించగా ప్రొఫెసర్ యోగేంద్ర యాదవ్, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్ ప్రొఫెసర్ చింతకింది కాసిం, కాచం సత్యనారాయణ, ఆమీర్ అలీ ఖాన్, దాస్‌రామ్ నాయక్, రెవ,,డాక్టర్ బిపి ఆశీర్వాదం , బిషప్ డాక్టర్ విల్సన్ సింగం , హాఫీస్ పీర్ ఖాళీఖ్ అహ్మద్ సాబిరి, అల్లమా హాఫీస్ మొహమ్మద్ అహ్మద్ నక్స్ బంది ప్రసంగించారు.దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వ మనువాదులు మూడవసారి అధికారంలోకి వచ్చేందుకు మతాల మధ్య తెగల మధ్య కులంలా మధ్య చిచ్చులు పెడుతూ రాజకీయ లబ్ధి పొందెందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.400 సీట్లు పార్లమెంటులో మాకు ఇవ్వండి భారత రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చి మనువాద హిందూ దేశంగా తీసుకువస్తామని అనేక సభలలో సిగ్గు లేకుండా ప్రసంగాలు చేస్తున్నారని వారు ఆరోపించారు.నేడు దేశంలో ఆర్ఎస్ఎస్ మనువాదులు చేస్తున్న అరాచకాలకు ప్రజాస్వామ్య వాదులందరూ ఏకమై ఎదురుకోవలసిన ఆసన్నం వచ్చిందన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో లౌకిక ప్రజాస్వామ్య వాదులందరూ బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి బిజెపికి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో అనేకమంది ప్రొఫెసర్లు ఉమ్మడి జిల్లాలోని క్రిస్టియన్, మైనారిటీ, కుల సంఘాల, నాయకులు మేధావులు పాల్గొన్నారు.



రాజకీయాలకు వన్నెతెచ్చిన మన్నె

- స్వచ్ఛమైన రాజకీయ నాయకుడిగా పేరు తెచ్చుకున్న శ్రీనివాస్ రెడ్డి
- పారిశ్రామికవేత్తగా ఎదిగి ప్రజా సమస్యల పరిష్కారం దిశగా
- నాయకులు ఎలా ఉండాలో ఆయనను చూసి నేర్చుకోవచ్చు



నవతెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఆయనకు రాజకీయ విరోధులు ఎవరూ లేరు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుండి ఆయన పోటీ చేస్తే రాజకీయాలక తీతంగా ఆయన అభ్యర్థిత్వాన్ని ఓటర్లు బలపరిచారు. రాజకీయాలలో ఎదగాలంటే ఎత్తుగడ ఉండాలి.కఠోర శ్రమ ద్వారా ప్రతిపక్షాలను తమ వైపు తిప్పుకునేలా ఎత్తుగడలు వేయాలి. మన్నె శ్రీనివాస్ రెడ్డి మాత్రం ప్రజల మనిషిగా వచ్చి బీఆర్ఎస్ నుండి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసే విజయం సాధించడం ద్వారా నేటికీ రాజకీయ విలువలు ఉన్నాయని ఆయన తెలిపారు. 2024లో జరిగే పార్లమెంటు బరిలో మన్నె శ్రీనివాస్ రెడ్డి మరోసారి నిలిచారు. ఇప్పుడు కూడా ఓటర్లు మచ్చలేని మన్నే శ్రీనివాస్ రెడ్డిని బలపరచాలని నాయకులు కోరుతున్నారు. ఎన్నికల్లో గెలవడానికి మన్నె శ్రీనివాస్ రెడ్డి ఎంచుకున్న మార్గం అందరిని ఆకర్షింప చేస్తుంది. ఆకర్షించే ప్రసంగాలు కాదు ఆచరణ ముఖ్యమని ఆయన చెబుతున్నారు. ముఖ్యంగా దేశ భవిష్యత్తును తెలియజేసే పార్లమెంట్ ఎన్నికలలో మాకు బీజేపీ ప్రత్యర్థి అని చెబుతూ వస్తున్నారు. మోడీ ప్రభుత్వం 2024 లో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టో పై ఆయన విమర్శలు గుప్పిస్తున్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 10 ఏళ్లలో ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఇప్పుడు హడావుడి చేయడం పట్ల ఆయన తప్పుపడుతున్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా దేశ ప్రజలకు పసలేకుండా పోయిందన్నారు. పేద ప్రజలందరికీ ఆవాస్ యోజన పథకం కింద సొంత ఇంటి కల నిర్మాణం కలగానే మారిందని ఆయన మండి పడ్డారు. అందరికీ ఉచిత విద్య వైద్యం మాటలతోనే గారడి చేస్తు న్నారని ఆయన దుయ్యబట్టారు. మతప్రాధిత రిజర్వేషన్లను రద్దుచేసి మైనార్టీలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ప్రజాస్వామిక విధానాల అవలంబిస్తున్న ప్రభుత్వాలను పడగొట్టి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని ఆయన పిలుపు నిస్తున్నారు. మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న తనను ప్రజాస్వామికవాదులు లౌకికవాదులు ఉద్యోగులు విద్యార్థులు మహిళలు ఉద్యోగులు యువకులు కార్మికులు అర్చకులు రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు.



వివాహావేడుకల్లో ఎమ్మెల్యే ..

నవతెలంగాణ - పెబ్బేరు



పెబ్బేరు మండలం తిప్పాయపల్లి గ్రామంలో శనివారం తన వ్యక్తిగత భద్రత అధికారి రామకృష్ణ చెల్లెలి వివాహం సందర్భంగా చేపట్టిన సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ స్వామి తీర్థ ప్రసాదాలను స్వీకరించి కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఆయన ఫోటోలు దిగి కాసేపు సందడి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్, వెంకటేష్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నాయకులు రంగాపురం రామచంద్రారెడ్డి, గ్రామ నాయకుడు కొండారెడ్డి, చీర్ల శేఖర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి హస్తం ఆర్థిక సాయం : ఎమ్మెల్యే

నవతెలంగాణ- వనపర్తి



వనపర్తి నియోజకవర్గ పరిధిలోని గోపాల్ పేట్ మండలం పోల్కెపహాడ్ గ్రామానికి చెందిన పేట బుచ్చన్న (70) శుక్రవారం కన్నుమూశారు. ఈ విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ ఉమ్మడి గోపాల్ పెట్, రేవల్లి మండలాల ఇన్చార్జ్ ఎం. సత్య శీలా రెడ్డి మన స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకుపోగా, ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో స్పందించి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం పార్టీ నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డేమాన్ వెంకటస్వామి, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఏదుట్ల రవి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుంటి కర్ణాకర్, యూత్ ఉపాధ్యక్షుడు సింగారపు చరణ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికలలో బీజేపీని చిత్తుగా ఓడించండి

- సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్

నవ తెలంగాణ -పానగల్

లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని, బలపరిచినమిత్రపక్షలను చిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి జబ్బార్ అన్నారు. పాన్గల్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో శనివారం సీపీఐ(ఎం) గ్రామకార్యదర్శులు సమావేశం వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వనపర్తి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, ఎండి జబ్బా, జిల్లా కమిటీ సభ్యులు ఏం బాల్య నాయక్,వేణుగోపాల్ హాజరయ్యారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జబ్బార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని, దాని మిత్రపక్షాలను ఈ ఎన్నికలు చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీ పాలనలో పది సంవత్సరాల కాలంలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు కేవలం మతం పేరుతో కులం పేరుతో రెచ్చగొట్టి దేశాన్ని నాశనం చేస్తున్న బీజేపీని ఓడించాలని వారు పిలుపునిచ్చారు. పది సంవత్సరాల కాలంలో బిజెపి పరిపాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. 29వ తేదీన వనపర్తి జిల్లా కేంద్రంలో దాసరి లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ ఆదివారం 10 గంటలకు సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య, వెస్లీ, హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న సీపీఐ(ఎం) పార్టీ సభ్యులు సానుభూతిపరులు హాజరుకావాలని వారు కోరారు.

పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరపాలి

- నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్



నవతెలంగాణ -అమరచింత

పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని మండలంలో ఏర్పాటు చేస్తున్న ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అన్ని వసతులు కల్పించాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ ఎన్నికల అధికారులకు ఆదేశించారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను అదనపు జిల్లా కలెక్టర్ మయాంకు మిత్తల్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, మంచినీటీ వసతి, తప్పనిసరిగా గదులలో ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికలను సజావుగా జరుపుకునేందుకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ ఎన్నికలను శాంతియుతంగా జరుపుకునేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమరచింత తహసిల్దార్ షేక్ చాంద్ పాషా, పురపాలక కమిషనర్ నూరల్ నబీన్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈఓ భాస్కర్ సింగ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి నియోజకవర్గం లో టిఆర్ఎస్, ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికల పర్వం కొనసాగుతోంది. వనపర్తి మండలం నాగవరం సింగిల్ విండో డైరెక్టర్ చెన్నయ్య తో పాటు కాశీంనగర్ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శేఖర్ లకు శనివారం తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక నాయకులు వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి ఆధ్వర్యంలో వారు టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వారు తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని స్థానిక నాయకుల, ప్రజాప్రతినిధుల ఆకాంక్షల మేరకే చేరికల కార్యక్రమం చేపట్టినట్లు వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రహీం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చు

- శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు సురేష్ శెట్టి

నవతెలంగాణ- వనపర్తి

పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చని, ఆ లక్ష్యంతో ముందుకు వెళితే విజయం వరిస్తు ందని శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి, సేవా సమితి ఫౌండర్ పూరి చంద్ర ́కళ అన్నారు. వనపర్తి పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీకి చెందిన సానియా ఇంటర్ ఒకేషనల్ పరీక్షల్లో 1000/960 మార్కులతో జిల్లా ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా శనివారం ఆమెను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద కుటుంబంలో జన్మించిన సానియా కష్టపడి చదువుకొని ర్యాంకు సాధించడం హర్షనీయమని చెప్పారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకుని ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు. పేద విద్యార్థులకు భవిష్యత్తులో శ్రీ వాసవి సేవా సమితి ద్వారా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.

రక్తదాన శిబిరం విజయవంతం

నవతెలంగాణ - అమరచింత

శబరి నాథ్ గౌడ్, అక్షయ్ గౌడ్ ల జ్ఞాపకార్థమై శనివారం అమర్ చింత మునిసిపాలిటీలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైందని నిర్వాహకులు కమలాకర్ గౌడ్, పురుషోత్తం గౌడ్ లు తెలిపారు. పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా సమీపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి పాలమూరు బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని నీలగిరి శాలిమట్టం పీఠాధిపతి రాయచూరు సుగురాయ్య స్వామి ప్రారంభించారు. ఈ శిబిరంలో 55 మంది రక్తదానం చేశారు. రక్తదానం ఇచ్చుటకు దాతలు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, పురపాలక చైర్పర్సన్ మంగమ్మ శీలన్ గౌడ్, మేర్వ రాజు, క్యామ భాస్కర్, నరసింహులు గౌడ్, మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

వీపనగండ్ల : మండల పరిధిలోని సంగి నేనిపల్లి గ్రామానికి చెందిన మైలారం బాలయ్య వారం రోజుల క్రిందట అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. అదేవిధంగా గ్రామానికి చెందిన గత కొంతకాలంగా వార్డ్ మెంబర్ మీసాల రాజు అనారోగ్యంతో బాధపడుతూ ఉండడం గురించి, కుటుంబాలను ఆదుకోవాలని ఎంపిటిసిల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యాటక శాఖ, మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందిస్తూ వారు పంపిన పదివేల రూపాయలను, ఇరు కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 5000 చొప్పున మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులు ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ వికలాంగుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మీసాల మోహన్ ఆర్థిక సాయం అంద చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు అనేకసార్లు పేద ప్రజల కోసం ఆర్థిక సాయం చేస్తూ ఆదుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా వారు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసాల కురుమయ్య, ఉడుత కురుమయ్య, గోవుల నాగరాజు, సంగనముని జగదీష్, మీసాల రాజు తదితరులు పాల్గొన్నారు

ఎంపీ అభ్యర్థి గెలుపును సీఎంకు బహుమతిగా ఇవ్వాలి

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



నవతెలంగాణ - వనపర్తి

నాగర్ కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ని అత్యధిక మెజారిటీతో గెలిపించి మన పాలమూరు ముద్దుబిడ్డ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బాల్ నగర్, ఇందిరా కాలనీ, గాంధీనగర్, శనివారం రెండవ రోజు మార్నింగ్ వాక్ లో భాగంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే ప్రజల వద్దకు పాలన, ప్రజల ప్రభుత్వం అన్నారు. ఈ ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాలు పెట్టినా ఢిల్లీ నుండి గల్లీ వరకు చేరాలంటే అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందన్నారు. గత బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేని ఇలాంటి ప్రభుత్వాలను నమ్మ వద్దన్నారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపిస్తే మన రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతాడని కావున ప్రజలారా బిజెపి టిఆర్ఎస్ పార్టీ మాయమాటలు నమ్మకండి పిలిస్తే పలికే నాయకుడు మన డాక్టర్ మల్లు రవికి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. మార్నింగ్ వాక్ లో వనపర్తి పట్టణ అధ్యక్షులు వనపర్తి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్స్ కో ఆప్షన్ నెంబర్స్, మాజీ కౌన్సిలర్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ మత్స్యకార సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ సేవాదళ్ అన్ని వార్డుల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఓటర్ బాధ్యతలపై మెగా ర్యాలీతో అవగాహన కల్పించాలి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్



నవతెలంగాణ - వనపర్తి

ప్రజాస్వామ్య పరిరక్షణకై ఓటరుకు తన బాధ్యతలను గుర్తుచేయడానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచనల మేరకు వనపర్తి జిల్లాలో మెగా ర్యాలీ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ ఆదేశించారు. ఏప్రిల్ 29వ తేదీన సాయంత్రం 5.30 నుండి దాదాపు 5000 మందితో మెగా ర్యాలీ నిర్వహించేందుకు అనుసరించాల్సిన వ్యూహం పై శనివారం ఉదయం తన ఛాంబర్ లో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం సాయంత్రం 5.30 నుండి మూడు ప్రాంతాల నుండి ఏక కాలంలో 3 ర్యాలీలు ఏర్పాటు చేయాలన్నారు. మూడు ర్యాలీలు సాయంత్రం 6.00 గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో కలిసే విధంగా ప్రణాళికలు చేయాలన్నారు. ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం నుండి ఒక ర్యాలీ, ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణం నుండి ఒక ర్యాలీ, టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణం నుండి మరో ర్యాలీ ఉండే విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు వాటికి సంబంధించిన సిబ్బంది, లబ్దిదారులతో ఈ మెగా ర్యాలీ నిర్వహించాలని సూచించారు. ఒక్కో ర్యాలీలో కనీసం 2000 మంది ఉండాలని ఆయా శాఖలకు సంబంధించిన సిబ్బంది, లబ్దిదారులు వారి వారి సంప్రదాయ వేషధారణతో ర్యాలీ లో హాజరు కావాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటరు రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని అదే సమయంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసి పారదర్శక ఎన్నికల నిర్వహణకు సహకరించే విధంగా ప్రజలను అవగాహన కల్పించాలనేది ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఏప్రిల్, 29వ తేదీన ఓటరు చైతన్య శోభాయాత్ర పేరుతో మెగా ర్యాలిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు ఆయా శాఖల ఉన్నతాధికారులకు వారి శాఖల సిబ్బందితో పాటు లబ్దిదారుల సమీకరణ కై బాధ్యతలను అప్పగించారు. ర్యాలీకి రోడ్డు భద్రత బందోబస్తు చేయాల్సిందిగా డిఎస్పీ వెంకటేశ్వర్లు ను సూచించారు. కనీస మౌలిక వసతుల ఏర్పాటు కొరకు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కవులు కళాకారులు, యువత, స్వచ్ఛంద సంస్థలు ఈ ఓటరు చైతన్య శోభాయాత్ర లో స్వచ్ఛందంగా పాల్గొని తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు అందరూ పాల్గొన్నారు.

దేశం ఆర్థిక సామాజిక సంక్షోభంలోకి నెట్టబడుతోంది

- టీజేస్ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ.ఖాదర్ పాష

నవతెలంగాణ : వనపర్తి



కేంద్ర ప్రభుత్వం అవలంబించిన విధానాల వల్ల దేశం ఆర్థిక సామాజిక సంక్షోభంలోకి నెట్టబడు తోందని టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ.ఖాదర్ పాష శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిఆర్ఎస్, బిజెపి విధానాలను సమర్థించిందని, బిజెపి ప్రవేశపెట్టిన బిల్లులు చట్టాలను సమర్ధించిందని విచారం వ్యక్తం చేశారు. నోట్ల రద్దు జీఎస్టీ వీటి పర్యవసానమే జాతీయస్థాయిలో ఆర్థిక పరమైన సమస్య తలెత్తిందని చెప్పారు. దేశంలో గుప్పెడు మంది చేతిలో సంపద పొగైందని, దేశంలో ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన కోటీశ్వరులు 80 మంది ఉంటే ప్రస్తుతం 161కి చేరిందని తెలిపారు. దేశ సంపద సగం వారి చేతుల్లోకి పోయిందని, ఆర్థికంగా అనుభవిస్తున్న సంపద పది శాతం ఉందన్నారు. అసమానతలు పెరిగిపోయాయని, నిరుద్యోగం రెండు శాతం నుంచి 8 శాతానికి పెరిగిపోయిందన్నారు. ధరలు పెరిగి ఆర్థిక సంక్షోభం నెలకొందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు రెండింతలు పెరిగిపోయాయని, ప్రభుత్వం క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగినట్లు చూపించి పన్నుల రూపంలో దోచుకున్నారని పేర్కొన్నారు. ఎరువులు, విత్తనాల ధరలు పెరిగిపోయి వ్యవసాయ సంక్ష వానికి దారి తీస్తోందన్నారు. రైతంగానికి ఐదు లక్షల కోట్లు రుణమాఫీ చేసేందుకు డబ్బులు లేవని చెప్పే మోదీ ప్రభుత్వం, కార్పొరేట్ రంగానికి 30 లక్షల కోట్లు బ్యాంకు రుణాలను మాఫీ చేసిందన్నారు. దేశం సంపద కార్పొరేట్ల రంగానికి దోచి పెట్టడంతో అదాని ఆస్తులు విపరీతంగా పెరిగిపోయాయని, ప్రభుత్వం వారికి సహకరిస్తుందని విచారం వ్యక్తం చేశారు. దేశంలో ఆర్థిక పరిస్థితి దిగజారి ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందన్నారు. ప్రభుత్వం లెక్కలే చెప్పడం బాధాకరమన్నారు. నిరుద్యోగం , ధరలు పెరిగి పోయాయనీ, ప్రశ్నిస్తే ప్రభుత్వాలు అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని చెప్పారు. వీరి నుండి విముక్తి పొందే లక్ష్యంతో తెలంగాణ జన సమితి పార్టీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి గెలుపు కోసం పూర్తి స్థాయి లో ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్కు మద్దతి స్తున్నామని అన్నారు.

ఈ నేపథ్యంలో బిజెపి బీఆంˆఎస్ లను ఓడించి ప్రజా ఆస్తులను ప్రజాస్వామ్యాన్ని కాపాడు తామని ఉపాధి కల్పనకు చర్యలు తీసుకు ంటానని వాగ్దానం చేసిన ఇండియా కూటమికి, కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి ఓటు చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ విజ్ఞప్తి చేస్తున్నదన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం వెంటనే కొనుగోలు చెయ్యాలి



నవతెలంగాణ - వీపనగండ్ల

కొనుగోలు కేంద్రాలలో ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వంక గోపాల్ అన్నారు. మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజులు క్రితం వచ్చిన ధాన్యం నేటికీ కొనుగోలు చేయడం లేదన్నారు. తీవ్రమైన ఎండలో ఉన్నాయని, రెండు రోజుల్లోనే ప్రభుత్వం నిర్దేశించిన 17 తేమశాతం వస్తుం దన్నారు. రైతుల ధాన్యం ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. కొన్ని గ్రామంలో ఇంకా నేటికి కొనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేయలేదన్నారు. ఆ గ్రామాల్లో తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కూడా రైతుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు లారీల రాకపోవడం వలన ధాన్యం తరలించడం లేదని, వెంటనే మిల్లులకు ధాన్యం తరలించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల దగ్గర రైతులకు త్రాగునీరు, టెంట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ,ప్రాథమిక చికిత్స కిట్లు ఏర్పాటు చేయడం లేదన్నారు. వసతులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగు తుందన్నారు. తక్షణమే వసతులు కల్పించి, ధాన్యం కొనుగోలు చేయాలని లేకుంటే రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు చల్మా రెడ్డి, ఎం కురుమయ్య, మండల నాయకులు ఎండి అమీర్, దగడపల్లి కురుమయ్య, చింతకుంట గోవిందు తుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలు ప్రారంభం

వనపర్తి : వనపర్తి జిల్లా గోపాల్పేట మండల కేంద్రంలో నిర్వహించనున్న కోదండ రామస్వామి ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర స్థాయి వృషభరాజ బండలాగుడు పోటీలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగ సందర్భాల్లో, ఉత్సవాల సందర్భాల్లో గ్రామాల్లో నిర్వహించే బండలాగుడు పోటీల కార్యక్రమంతో గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంటుందని, బండలాగుడు పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం కోదండ రామస్వామి ఆలయంలో సీతారామ లక్ష్మణులకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్పేట్ కాంగ్రెస్ నాయకులు సత్య శీలా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు శివన్న, ఉపాధ్యక్షుడు మంగదొడ్డి నాగే శేషు యాదవ్, యూత్ అధ్యక్షుడు ఎండి బాలపీరు,మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య, కోదండం,వార్డు నెంబర్ వెంకటయ్య, బుచ్చన్న నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలల హక్కులను సంరక్షించాలి

వనపర్తి : ప్రతి గ్రామంలో పట్టణంలో బాలల హక్కులను తల్లిదండ్రులు, సమాజంలోని పౌరులంతా కచ్చితంగా సంరక్షించాలని సోషల్ వర్కర్ ఎం నరేందర్ సూచించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ వనపర్తి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో చింతకుంట గ్రామంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు వారు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి బాలల హక్కులు, రక్షణ చట్టాలపై శనివారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం-2006 ప్రకారం అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండకుండా బాల్య వివహాలు చేయడం చట్ట రీత్యా నేరమన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ఉ, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఫలితాలలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

ఇటీవల ప్రకటించిన ఐపీఈ 2023-24 ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జోష్న మాట్లాడుతూ వీరిలో ఎన్.స్నేహ ఇంటర్ ప్రథమ సంవత్సర బైపీసీలో 440కి కాను 429మార్కులు సాధించింది. జిల్లాస్థాయి ర్యాంకుతో పాటు కొల్లాపూర్ టౌన్ టాపర్‌గా నిలిచిందన్నారు. అదేవిధంగా బి.మౌనిక 428/440 టౌన్ టాపర్, డి.మౌనిక 414/440 మార్కులతో విజేతలుగా నిలిచారన్నారు. 40 మంది విద్యార్థులలో 36 మంది 90శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సర విద్యార్థులలో అలివేలు 797/1000 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారని ఒక ప్రకటనలో తెలిపారు.

మార్నింగ్ వాక్‌లో మల్లు రవి ప్రచారం



నవతెలంగాణ-కందనూలు

ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి మార్నింగ్ వాక్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. శనివారం జడ్పీ గ్రౌండ్‌లో వాలీబాల్ ప్లేయర్స్‌తో, వాకర్‌తో, కరాటే కోచర్‌తో గ్రౌండ్‌లో చిన్న పిల్లలతో ఆడుతూ, బస్టాండ్‌లో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, ప్రయాణికుల వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ మల్లు రవితో పాటు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే మోహన్ గౌడ్, టీపీసీసీ సభ్యులు కోలన్ వల్లభ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భగవంతు రెడ్డి, జడ్చర్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి, ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు, పార్లమెంటు ఇంచార్జ్ ఎండి.హబీబ్ రెహమాన్, తెలకపల్లి మాజీ జడ్పీటీసీ నారాయణ గౌడ్, 24వ వార్డు కౌన్సిలర్ ఎండి.నిజాముద్దీన్, 13వ వార్డు కౌన్సిలర్ కావలి శ్రీనివాసులు, 22 వార్డు సునేంద్రా, కౌన్సిలర్లు మార్నింగ్ వాక్‌లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు మెట్టు, సీనియర్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండి.సలీం ఇంతియాజ్, అయూబ్, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోనాసి రాములు, రిటైర్డ్ అగ్రికల్చర్ ఆఫీసర్ లక్ష్మయ్య, ఏఐసీసీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కమ్యూనికేషన్ కో-ఆర్డినేటర్ తైలీ శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అల్మానక్ విధానాన్ని రద్దు చేయాలి

- రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొర్ర ఈశ్వర్ లాల్



నవతెలంగాణ- అచ్చంపేట

గెస్ట్ లెక్చరర్లను పూర్తి అకాడమిక్ ఇయర్‌కు ఎంపిక చేసుకుని యూనివర్సిటీల అల్మానక్ ప్రకారంగా సంవత్సరంలో 6, 7నెలలకు మాత్రమే పని చేయించుకుని ఆ తర్వాత మీ దారి మీదే మా దారి మాదే అనే తీరు డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల పాలిట శాపమైన అల్మానక్ విధానాన్ని రద్దు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొర్ర ఈశ్వర్ లాల్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. విద్యార్థులకు ప్రిపరేషన్ హాలిడేస్, ఫెస్టివల్ హాలిడేస్, ఎగ్జామ్స్ జరుగుతున్నాయనే కారణంగా గెస్టు లెక్చలర్ల సేవలకు విరామం ఇవ్వడం, పాఠాలు బోధిస్తేనే పైసలిస్తామనే విధానం ఉన్నత విద్యావంతులను అవమానించడమేనన్నారు. ఈ విధానం వల్ల ఏడాదిలో 5నెలలు వేరే పని చేసుకోలేక విద్య బోధనే తమ కర్తవ్యంగా భావించే గెస్ట్ లెక్చలర్లను ప్రతి ఏటా త్రీమెన్ కమిటీలతో డెమోల ద్వారా శీల పరీక్ష చేసే విధానం ప్రతి ఏటా పాటిస్తున్నారన్నారు. ఒకే రాష్ట్రంలో వేరే విద్యాసంస్థలలో అనుసరించని పద్ధతిని కేవలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విధానాన్ని అమలు చేయడం ఉన్నత విద్యావంతులైన డిగ్రీ గెస్ట్ లెక్చలర్లను వివక్షతతో చూడడమేనన్నారు. యూనివర్సిటీల అల్మానక్ ప్రకారంగా కాకుండా ఆటో రెన్యువల్‌తో కంటిన్యూ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని 145 డిగ్రీ కళాశాలలో 1600 పైగా గేస్ట్ లెక్చరర్‌లు పనిచేస్తున్నారని, గత పదేళ్ల నుండి ఈ విధానంలో పని చేస్తూ ఉన్నత విద్య వ్యవస్థను కాపాడడంలో ప్రధాన భూమిక పోషిస్తూ 70శాతం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు గెస్ట్ లెక్చలర్లతోనే నడుస్తున్నాయన్నారు. మా ప్రధాన డిమాండ్ ప్రస్తుతం పనిచేస్తున్న గేస్ట్ లెక్చరర్లందరినీ ఆటో రెన్యువల్ చేయాలన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా 12 నెలలకు కంసాలిడేటెడ్ పే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పి.బాలరాజు, ట్రెజరర్ శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు గాయత్రి, జిల్లా సెక్రటరీ వెంకటస్వామి, కళాశాల అధ్యక్షులు డాక్టర్ కృష్ణగోపాల్, ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, గోపాల్ మల్లయ్య, ముంతాజ్ ఉన్నారు.

ఘనంగా భారాస పార్టీ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్ :

జిల్లా కేంద్రంలోని భారాస కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి, తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం నాగర్‌కర్నూ ల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసి, ప్రపంచ పటంలో స్థానం కల్పించినది బీఆర్ఎస్ పార్టీ అన్నారు. 23 ఏళ్ల పార్టీ ప్రస్థానంలో ఎన్నికలతో సంబంధం లేకుండా ప్రజల సంక్షేమం కోసం, తెలంగాణ పునర్నిర్మాణం కోసమే బీఆర్ఎస్ పని చేసిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయం, పారిశ్రామికం, ఐటీ రంగాలలో అద్భుతమైన ప్రగతి సాధించిందన్నారు. వ్యవసాయ రంగంలో 2కోట్ల 50లక్షల మంది ఉపాధి పొందారని, ఐటీ రంగంలో 6లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాలని, రాష్ట్రంలో 24గంటల పాటు కరెంటు వల్ల పారిశ్రామిక రంగం ప్రగతి సాధించిందన్నారు. అలాగే ఇంటింటికి మంచినీళ్లు, రైతుబంధు, రైతు రుణమాఫీ, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్టు, బతుకమ్మ చీరలు, రంజాన్ కానుక వంటి వినూత్న పథకాలతో చరిత్ర సృష్టించారన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు, రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలు స్థాపించి, 2లక్షల ఉద్యోగాలు కల్పించారన్నారు. మే 13న నిర్వహించబోయే పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు, ప్రజలు అప్రమత్తంగా ఉండి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని, పార్లమెంట్ భారాస పార్టీ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి రాక..

నవతెలంగాణ - ఊరుకొండ

పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఊరుకొండ మండలానికి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆదివారం విచ్చేస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొమ్మగొని వెంకటయ్య గౌడ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఊరుకొండ మండలంలో వివిధ గ్రామాలకు విచ్చేసి ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం ఉదయం శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం ఇప్పపహాడ్, జకినాలపల్లి, గుండ్లగుంటపల్లి, నర్సంపల్లి, ఊర్కొండ పేట మరియు సాయంత్రం ఊర్కొండ, ముచ్చర్ల పల్లి, రాంరెడ్డి పల్లి, బొమ్మరాజుపల్లి, జగబోయిన్ పల్లి గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటిస్తారని.. ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి ఊరుకొండ మండల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

అసంక్రమిత వ్యాదులపై అవగాహన



నవతెలంగాణ-కందనూలు

అసంక్రమిత వ్యాదుల మూడవ విడత స్క్రీనింగ్ పరీక్షలు మేలో ప్రారంభిస్తున్నామని అందులో భాగంగా నాగర్‌కర్నూలు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు, పల్లె దవాఖాన వైద్య అధికారులకు, స్టాఫ్ నర్సులకు, పర్యవేక్షణ అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. కె.సుధాకర్ లాల్ మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్‌ను గత రెండు విడతలుగా విజయవంతంగా నిర్వహించామన్నారు. మళ్ళీ ఇప్పుడు మూడవ విడత ఎన్‌సీడీ స్క్రీనింగ్ పరీక్షలు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఆశాలు, ఏఎన్ఎంలు నిర్వహించేలా ప్రతి ఒక్కరికి ట్రైనింగ్ అందిస్తామన్నారు. ఈ శిక్షణను సద్వినియోగ పరుచుకొని మన జిల్లాను ఎన్‌సీడీ స్క్రీనింగ్‌లో ఉన్నత స్థానంలో ఉంచాలన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డా.అబ్దుల్ వశి అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి కృష్ణ మోహన్, డా.రవి కుమార్ నాయక్, డా.బీమా నాయక్, డా. లక్ష్మణ్, డా.సాయినాథ్ రెడ్డి, వైద్య అధికారులు, పర్యవేక్షణ అధికారులు పాల్గొన్నారు.

సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయండి

- నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరబ్

నవతెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికలకు సంబంధించి ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే ప్రజలు ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా రూపొందించిన సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరబ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వాహణపై ఏదైనా అభ్యంతరాలు, ఫిర్యాదులు ఉంటే కమాండ్ కంట్రోల్ రూమ్ గ్రీవెన్స్ పోర్టల్, 1950 సంప్రదించాలని సూచించారు. నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల, కలెక్టరేట్ కార్యాలయా ల్లో సీ-విజిల్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల సమయంలో డబ్బు, బహుమతులు, మద్యం పంపిణీ, అను మతి లేకుండా ప్రైవేట్ ఆస్తులపై పోస్టర్లు, ప్రచారం, ఓటర్ల కు బెదిరింపులు, రాత్రి 10గంటల తరువాత ప్రచారం తదితర వాటిపై సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు 100 నిమిషాలలో చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సీ-విజిల్ యాప్ ద్వారా నియోజకవర్గంలోని ప్రతీ పౌరుడు తన ముందు జరిగే ఎన్నికల ఉల్లంఘనలు, అక్రమాలను నేరుగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఓటర్లను మభ్య పెట్టేం దుకు రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించడం, అభ్యర్థుల దుష్ప్రవర్తనపై ఎవరైనా ఫిర్యాదులపై చేయొచ్చన్నారు. వాటికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను తీసి సీ-విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే ఎన్నికల అధికారులకు చేకూరు తుందన్నారు. ఈ ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో ఎన్నికల అధికారులు సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. మన దగ్గర ఉన్న స్మార్ట్‌ఫోన్‌లో గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ స్టోర్ నుంచి సీ-విజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయా లని, అందులో మన వివరాలతో లాగిన్ అవ్వాలి. ఆ తర్వాత ఎక్కడైనా డబ్బు, మద్యం, గిఫ్టులు పంపిణీ గానీ.. సరఫరా గానీ జరిగినట్లు గుర్తిస్తే.. వాటిని రహస్యంగా సెల్‌ఫోన్‌లో ఫోటోలు తీసి వాటిని సీ-విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేసి వివరాలు వెల్లడించాలన్నారు. 2 నిమిషాల నిడివి ఉన్న వీడి యోలను కూడా అప్‌లోడ్ చేసే అవకాశం ఉంటుందని, ఫోటోలు, వీడియోలు అప్‌లోడ్ చేసే సమయంలో సెల్ ఫోన్‌లో జీపీఎస్ ఆన్ చేసి ఉండాలని, అభ్యర్థులు, స్థానిక నాయకులు ఎవరైనా వచ్చి తమ పార్టీకే ఓటు వేయాలని డబ్బులు పంచేందుకు ప్రయత్నించినా ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు. అంతేకాకుండా రాజకీయ పార్టీలకు చెందిన నేతలు ఎవరైనా ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీల్లో విద్వేష పూరిత వ్యాఖ్యలు చేసినా ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. సీ-విజిల్ యాప్ ద్వారా పంపిన ఫోటోలు, వీడియోల ద్వారా ఎన్నికల్లో అక్రమాలను అరికట్టవచ్చని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు



భూములు పోతాయి.. రిజర్వాయర్ వద్దు

- ఎవరికి చెప్పుకోవాలో తెలియక రైతన్నల సతమతం
- తహసిల్దార్ కార్యాలయంలో వినతి
- మీరైనా ఆపండని పోలీసులకు విన్నపం
- రిజర్వాయర్ నిర్మాణానికి సర్వే పనులు ప్రారంభం

నవతెలంగాణ-బల్మూరు

'రిజర్వాయర్ ద్వారా నీళ్ల వస్తే మాకు సాగునీటి కష్టాలు తీరుతాయనుకున్నాం. కానీ.. మా భూములు రిజర్వాయర్‌లో కలిసి పోతాయనుకోలేదు. మా భూములు కోల్పోయే రిజర్వాయర్ నిర్మాణం మాకొద్దు..! మా భూములు మాకుంచి మాకు సాగునీటి కాల్వల ద్వారానే నీరు అందిస్తే చాలంటూ మండలంలోని మైలారం, బల్మూర్, అనంతవరం, గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న వైనం. మండలంలో మైలారం గుట్టు సమీపం నుండి ఉమామహేశ్వర రిజర్వాయర్ నిర్మాణం పనులకు సర్వేలు ప్రారంభమయ్యాయి. దీంతో ఆయా గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రిజర్వాయర్ నిర్మాణంలో ఎంతమంది రైతుల భూములు కోల్పోతున్నాము రెవెన్యూ అధికారులు మాకు సరైన విధంగా రైతుల వివరాలు తెలుపుతూ వివరాలు ఇవ్వాలని కోరుతున్నారు. రిజర్వాయర్ నిర్మాణం జరగకుండా రెవెన్యూ అధికారులు ఆపాలని వారు శనివారం తహసిల్దార్ సైలేందర్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న ఎంతోమంది సన్న చిన్న కారు రైతులను తమ భూములు కోల్పోయేలా చేయడం తగదని, తహసిల్దార్ కార్యాలయం నుండి మీరైనా ప్రభుత్వానికి తెలియజేయాలని కోరుతూ వినతిపత్రంలో పేర్కొన్నారు. రిజర్వాయర్ నిర్మాణం పనులను సర్వేకు వస్తున్న అధికారులను మీరైన అడ్డుకోవాలని కోరుతూ మండల రైతులు భూములు కోల్పోతున్న రైతులు సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బాలరాజుకు ఫిర్యాదు చేశారు. భూములు కోల్పోతున్న తమకు న్యాయం జరిగేలా చూడాలని భూములు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లాస్థాయి అధికారులకు తమరి ద్వారా తెలియజేయాలని కోరుతూ వినతి పత్రంలో పేర్కొంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో రిజర్వాయర్ నిర్మాణానికి అన్ని అనుమతులున్నాయని మరమ్మతులు సర్వేలు ప్రారంభించవచ్చని ప్రభుత్వం ద్వారా తమకు ఆదేశాలున్నాయని సంబంధిత శాఖ అధికారులు తెలియజేస్తున్నారు. అయినప్పటికీ కొందరు రైతులు ఏం జరుగుతుందోనన్న అయోమయంలో ఉన్నారని తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే రిజర్వాయర్ పనులను ప్రారంభించేందుకు సర్వే పనులు ప్రారంభించినట్లు రెవెన్యూ, సర్వే డిపార్ట్‌మెంట్ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు తెలుపుతున్నారు. మండలం లో ఉమామహేశ్వర రిజర్వాయర్ నిర్మాణం చేపట్టేందుకు అధికారులు సర్వేలను ప్రారంభించారు. సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు పనుల ను ప్రారంభిస్తూ తమకు ప్రభుత్వ ఆదేశాల మేరకు అందిన రిపోర్టు సర్వే ప్రకారం సర్వే చేస్తున్నామని తెలిపారు. కొందరు రైతులు ఆందోళన చెంది తమ పనులను అడ్డుకునేందుకు ప్రయత్నించడం తగదని తమ పనులను తాము చేసుకునేలా సహకరించాలని వారు అన్నారు.







చిన్నారులకు పౌష్టికాహారంతో మెరుగైన విద్య : ఈఓ







నవతెలంగాణ-తెలకపల్లి

అంగన్వాడీ కేంద్రాల ద్వారా 3నుంచి 6 ఏండ్ల చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో మెరుగైన విద్య అందించబడుతుందని తెలకపల్లి మేజర్ గ్రామపంచాయతీ ఈవో కె.వి.భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీసీ కాలనీలోని అంగన్వాడీ సెంటర్‌లో ప్రీస్కూల్ వార్షికోత్సవాన్ని నిర్వహించి చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు ప్రతిరోజు పౌష్టికాహారంతోపాటు మంచి అలవాట్లు, ఆటపాటలు, ఆంగ్ల బోధన, పూర్వ గణితం, కథలు, తెలుగు వర్ణమాల, నేను నా పరిసరాలు వంటివి నేర్పిస్తున్నారన్నారు. 3 నుంచి 4ఏళ్ల చిన్నారులను ఎల్కేజీగా, 4 నుండి 5ఏళ్లలోపు చిన్నారులను యూకేజీగా విభజించి విద్యను అందిస్తున్నారన్నారు. అనంతరం కరికులం ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనలను వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ డి.చంద్రకళ, ఆశా కార్యకర్త పుష్పమ్మ ఆయా బి.లక్ష్మమ్మ, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

బల్మూరు : అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే ప్రీ స్కూలు తరగతుల ద్వారానే చిన్నారుల బుద్ధి వికసిస్తుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ నిర్మల అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన 'వార్షిక దినోత్సవం' (ఈసీసీఈడీ) ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల చిన్నారులకు వివిధ హోదాల అధికారులు, నాయకుల వేషధారణలు చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జయప్రద, భాగ్య, సునీత, నీలాబాయి, శ్రీదేవి, చిన్నారుల తల్లులు చిన్నారులు ఉన్నారు.

కొల్లాపూర్ రూరల్ : మండల కేంద్రంలో సీడీపీఓ కార్యాలయంలో కొల్లాపూర్ సెక్టార్ పరిధిలో పూర్వ ప్రాథమిక విద్య డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ వెంకటరమణ మాట్లాడుతూ కొల్లాపూర్ మండల కేంద్రంలో కొల్లాపూర్ సెక్టార్ పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాలలో చదువుతూ ఐదేండ్ల వయసు దాటిన పిల్లలందరినీ ప్రాథమిక పాఠశాలలో చేర్పడంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ అనంతలక్ష్మి, సూపర్వైజర్ జంగమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయండి : సీఐటీయూ







నవతెలంగాణ-పెంట్లవెల్లి

మేడేను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు డి.ఈశ్వర్ పిలుపునిచారు. సీఐటీయూ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం పెంట్లవెల్లి సీఐటీయూ కార్యాలయంలో శివలీల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. 1886 లో అమెరికా దేశం చికాగో నగరంలో 8గంటల పని దినం కావాలని ఆరోజు కార్మిక వర్గం పోరాటం నిర్వహిస్తే చాలామంది కార్మికులను కాల్చి చంపారు. వారి రక్తంలో తడిసిన ఎర్రగడ్డలను ప్రపంచవ్యాప్తంగా మే 1న మేడేను పండుగగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వివిధ రంగాల కార్మిక నాయకులు, సీఐటీయూ నాయకులు తిమ్మస్వామి, చిట్టెమ్మ, ఈశ్వర్, నరసింహ, అంబులమ్మ, వెంకటమ్మ, చందు, తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను జిల్లాలోని వ్యవసాయ కార్మికులు, వివిధ రంగాల కార్మికులు మేడే ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించిన మేడే సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న నేటి గడ్డు పరిస్థితుల్లో భారతదేశంలో కూడా బడా పెట్టుబడిదారులు కార్పొరేట్లు ఏకమై కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులు మేడేను అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించి కార్మికులు, కర్షకులు గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీలు సంఘటితంగా మేడేను నిర్వహించాలన్నారు. సమావేశంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సీఐటీ అనుబంధం సంఘం నాయకులు సాయిబాబా, ఐకేపీ వీవోఏ మండల నాయకులు నరసింహ, మధ్యాహ్న భోజన కార్మికుల నాయకులు లక్ష్మీ, అనసూయ, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకులు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్‌లో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు తప్పెట కిరణ్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాక శ్రీనివాసులు, వాడాల బాలపీరు, కర్నే భీమయ్య మేస్త్రి, ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ మెంబర్స్ యాదయ్య, ఆంజనేయులు, శ్రీశైలం, వెంకటస్వామి, రవీందర్, ఏ.చంటి, ఏ.ప్రదీప్, పాల్గొన్నారు.

కేసీఆర్ రోడ్ షోకు బయలుదేరిన గులాబీ శ్రేణులు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం బీఆర్ఎస్ దళపతి కేసీఆర్ నాగర్‌కర్నూల్‌లో రోడ్ షో బస్సు యాత్రకు పెద్దకొత్తపల్లి మండల కేంద్రం నుంచి బెట్టరి రేణుక నాగరాజు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి.నాగరాజు ఆధ్వర్యంలో శనివారం నాగర్‌కర్నూల్ బయలుదేరారు. వీరి వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమిశెట్టి రాజశేఖర్, కాన్ రెడ్డి అశోక్ రెడ్డి, గడ్డం మల్లికార్జున్, శివ, ఫరీద్, ఉపసర్పంచ్ మషన్న, తదితరులున్నారు. అలాగే మండల పరిధిలోని సాతాపూర్, పెద్దకార్పాముల, చంద్రకల్ తదితర గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలుదేరారు.



పెంట్లవెల్లి : మండలంలోని పలు గ్రామాల నుండి శనివారం నాగర్‌కర్నూల్‌లో కేసీఆర్ నిర్వహిస్తున్న రోడ్ షోకు బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతుల వెంకటేశులు, పెంట్లవెల్లి మండల జడ్పీటీసీ చిట్టమ్మ, సురేందర్ గౌడ్, ఎంపీపీ ఉమామహేశ్వరి, రాజేష్, మండల ఫాక్స్ ఛైర్మెన్ విజయ రామారావు, మండల కో-ఆప్షన్ నెంబర్ అబ్దుల్లా, మల్లేశ్వరం గ్రామం ఎంపీటీసీ ఈశ్వరి, నరసింహ, రఫీ, కార్యకర్తలు పాల్గొన్నారు.





పార్లమెంటు ఎన్నికలలో మల్లురవిని గెలిపించాలి

- యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొడిదల రాము

నవతెలంగాణ- కోడేరు

ఈ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ గత పదేండ్లుగా ప్రజాసేవకు ప్రజల సమస్యలపై పోరాటాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి అండగా ఉంటూ పార్లమెంటు ఎన్నికల్లో ఆయనను గెలిపించాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొడిదెల రాము కోరారు. శనివారం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం ఖాయమని ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యత డాక్టర్ మల్లురవి తీసుకుంటారని తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల అనేకమంది పేదలకు దక్కవలసిన సంక్షేమ పథకాలు దళారులకు చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నారని, జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కొన్ని పథకాలు ఆలస్యమయ్యాయన్నారు. పార్లమెంటు ఎన్నికల అనంతరం వాటిని కూడా అమలు చేస్తామన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం పార్టీ అభివృద్ధికి నిరంతరం పనిచేసిన డాక్టర్ మల్లు రవి విజయంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ యాదవ్, మండల అధ్యక్షులు పుట్టా రాము, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్, చామంతి రాజు, ఆది కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మద్యం గోదాంను ఆకస్మికంగా సందర్శన

తిమ్మాజిపేట : ఉమ్మడి జిల్లాలకు మద్యాన్ని సరఫరా చేసే మద్యం గోదాంను శనివారం ఎలక్షన్ అబ్జర్వర్ సౌరబ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మద్యం గోదాం ఇన్చార్జ్ మేనేజర్‌తో పాటు పలు విషయాలపై ఆరా తీశారు. ఈ డిపోకు ఎన్ని వైన్ షాపులు, బార్లు ఉన్నాయి. ఆ షాపులకు ఇప్పటి వరకు ఎంత స్టాక్ ఇచ్చారని ఆరా తీశారు. ఈ డిపోకు ఎన్ని సర్కిలు ఉన్నాయని ఎక్సైజ్ సూపరిటెండెంట్ గాయత్రిని అడుగగా కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట, మహబూబ్‌నగర్ ఉన్నాయని ఆమె తెలిపారు. ఎలక్షన్ సందర్భంగా ప్రతి వైన్ షాపును తనిఖీలు చేపట్టాలని ఈఎస్‌కు ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న వైన్ వైన్ షాపులలో తనిఖీలు చేపట్టారు. ఫామ్ వన్ ఫామ్ టు రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని వైన్ షాప్ యజమానులకు ఆదేశించారు. ఆయన వెంట ఇంచార్జ్ డిఎం.అబ్దుల్ వాసైఫ్, ఎక్సైజ్ ఎస్సైలు బాలేశ్వరి, నరేందర్ రెడ్డి, సూపర్వైజర్లు లచ్చయ్య, మధు, శివకుమార్, విజయలక్ష్మి, ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.

క్రీడాకారులకు అన్నదానం

ఊరుకొండ : క్రికెట్ క్రీడాకారులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని యూపీఎల్-3 మేనేజ్‌మెంట్, క్రీడాకారులన్నారు. శనివారం మండల కేంద్రంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న యూపీఎల్-3 క్రికెట్ టోర్నమెంట్‌లో వివిధ జట్ల క్రీడాకారులు హోరాహోరీగా పోటీపడుతున్న తరుణంలో అన్నదానం మహాభాగ్యం అనే విషయాన్ని గుర్తించి క్రీడాకారులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలనే సదుద్దేశంతో మండల కేంద్రానికి చెందిన పగడాల ఆంజనేయులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వంగ సంతోష్ రెడ్డి, రఫిక్, శంకర్, అశోక్, హరీష్, శ్రీకాంత్, బోయ రవి, సందీప్ కుమార్, సంతోష్, ఆది నారాయణ, అంజి, ఖాజా, శేఖర్, మల్లేష్, వెంకటేష్, సురేష్, యూపీఎల్-3 మేనేజ్‌మెంట్, స్పాన్సర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.



పెంచికలపాడు వాసికి డాక్టరేట్

నవతెలంగాణ - గట్టు



గట్టు ఆశ ఖండంలోని విద్యలో వెనుకబడి మండలం మొట్ట మొదటిగా గుర్తుకొచ్చే మండలం అంటే ఏదంటే అది ఘట్టమొనలేమి అన ప్రతి ఒక్కరికి తెలుసు. కానీ అలాంటి మండలంలోని డాక్టర్ పొందడం ఎంతో సంతోషకరమైన వార్తని ఘట్టు మండల ప్రజలు అంటున్నారు. ఇది మండల పరిధి లోని పెంచికలపాడు గ్రామానికి చెందిన.రంగన్న కుమారుడు. రంగస్వామి కి ఫ్యాకల్టీ ఆఫ్ మెడిసిన్ (బయో కెమిస్ట్రీ) విభాగంలో చెన్నైలోని మీనాక్షి అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నుంచి కిడ్నీల మీద పరిశోధనకు గాను డాక్టరేట్ ను పొందాడు. కాగా రంగస్వామి జీవితంలో చాలా కష్టపడి చదివి పైకి వచ్చినట్టు తెలుస్తుంది. ఏలాంటి ప్రాథమిక విద్య చదవకుండా డైరెక్ట్ గా ఓపెన్ పదవ తరగతి చేసి, మాస్టర్ ఆఫ్ సైన్స్ లో డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ నుంచి గోల్డ్ మెడల్ సంపాది%శీ%చాడు. తన విజయం లో తన అన్న పాత్ర ఎంతో ఉందని రంగస్వామి తెలిపాడు. ఈ ఘనత సాధించిన రంగస్వామి ని గ్రామస్థులు అభినందించారు.

114 క్వింటాల బియ్యం సీజ్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

శాంతి నగర్ పట్టణము లో ఒక ఇంట్లో అక్రమంగా I పీడీఎస్ బియ్యం నిల్వ ఉంచినట్లు పోలీస్ లకు నమ్మదగిన సమచారం రాగ శాంతి నగర్ పోలీసులు రైడ్ చేసి 221 సంచులలో 114 క్వింటాల(62 క్వింటాలు రైస్ , 52 క్వింటాలు నూకలు) పీడీఎస్ రైస్ ను గుర్తించి సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. శాంతి నగర్ పట్టణము లోని కోయిల దిన్నే రోడ్డు నందు ఒక ఇంట్లో ప్రభుత్వం పేదలకు పంచే %ూణు% బియ్యం ఉన్నట్లు నమ్మదగిన సమచారం రాగా శాంతి నగర్ సి ఐ కె. ఎస్ రత్నం ఆధ్వర్యంలో ఎస్సై సంతోష్ తన సిబ్బంది తో కలిసి ఆ ఇంటి పై రైడ్ చేసి పీడీఎస్ బియ్యం ను గుర్తించడం జరిగింది. వాటిని పరిశీలించగా 117 సంచులలో 62 క్వింటాలు పీడీఎస్ బియ్యం ను, 104 సంచులలో 52 క్వింటాల పీడీఎస్ బియ్యం నూకలు (మొత్తం 221 సంచులు, 114 క్వింటాలు)ఉన్నట్లు గుర్తించి ఇంటి యజమాని తెలుగు భాస్కర్ , లేట్ ఆంజనేయులు, వయస్సు -38 సం "లు, వృత్తి- పిండి గిర్ని R/o శాంతి నగర్ గా గుర్తించి అట్టి రైస్ ను సీజ్ చేసి నిందితుడి పై శాంతి నగర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లా లో పీడీఎస్ రైస్ అక్రమ రవాణా పై పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో నిఘా ఉంచడం జరిగిందన్నారు. అలాగే ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకెళ్లారాధని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు.

మల్లు రవి కి ఎన్ఎస్‌యూఐ మద్దతు



నవతెలంగాణ - ధరూర్

నాగర్ కర్నూల్ లో జరిగిన ఎన్ఎస్‌యుఐ ఎంపీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక కార్యక్రమం ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బల్మూర్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి కి మద్దతు గా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోగులంబ జిల్లా గద్వాల పట్టణం చెందిన వెంకటేష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి గారిని 7 నియోజకవర్గాల ఎన్ ఎస్ యూ ఐ నాయకులు మల్లు రవి గెలుపు కోసం కృషి చెయ్యాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తోనే దేశ భవిష్యత్తు భవితవ్యం మారుతుంది అని ,గత దశాబ్ద కాలం పాటు బీజేపీ కేవలం మాటలకే పరిమితం అయ్యింది అన్నారు. కావున గత ఎన్నికలలాగే కాంగ్రెస్ పార్టీ ని గెలిపియ్యాలి అని అన్నారు.

చేతిపంపు రిపేరు



గట్టు :గట్టు ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న చేతిపంపులు శనివారం రిపేర్ చేయించి మండల పరిధిలోని మాచర్ల గ్రామం లో పాండ్రం గుడి ఆలయం దగ్గర గత పది సంవత్సరాల నుంచి చేతిపంపు మరమతుల నోచుకోలేక చేతి పంపు అలాగే ఉండిపోయింది శనివారం నాడు ఏరియా వాళ్ళు దృష్టిలో ఉంచుకోండి వాటర్ బాయ్ నరసింహులు నుంచి రిపేర్ చేయించి కొత్త చేతి పంపు కొత్త పైపులు వేయించారు అక్కడున్న కాలిన వాళ్ళు చాలా సంతోషంతో వ్యక్తం చేశారు ఈ చేతికి పంపు రిపేర్ చేయించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

రూ.4.84 లక్షల నగదు సీజ్

జోగులాంబ గద్వాల : లోక్‌సభ ఎన్నికల కోడ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో, సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీలలో శనివారం రూ. 4,83,900 పోలీస్ అధికారులు సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటి కి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు.మనోపాడ్ మండల కేంద్రములో నిర్వహించిన వాహన తనిఖీలో రూ.1,00,000, ఐజ పట్టణం లో మేడికొండ రోడ్డు దగ్గర నిర్వహించిన వాహన తనిఖీలో రూ.69,500, ధరూర్ మండల నర్సన్ దొడ్డి చౌరస్తా దగ్గర నిర్వహించిన వాహన తనిఖీలో రూ.60,000,రాజోలి లోకల్ లో చెపట్టిన వాహన తనిఖీలో రూ. 102,000,గద్వాల్ రూరల్ పరిది లోని జమ్మి చెడ్ లో నిర్వహించిన వాహన తనిఖీలో రూ.52,400, ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నీ పుల్లూరు చెక్ పోస్ట్ దగ్గర చేపట్టిన వాహన తనిఖీలో రూ.లక్ష , మొత్తం రూ.4,83,900 ఏలాంటి రశీ దు లేని వాటిగా గుర్తించి సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు ,పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

ఉపాధి పనుల పరిశీలన

నవతెలంగాణ - ధరూరు



ధరూర్ మండల పరిధిలోని అల్లపాడు వివిధ గ్రామాలలో ధరూర్ మండలం చెందిన ఎంపీ ఈవో కృష్ణ మోహన్ ఆధ్వర్యంలోని జిల్లా అధికారులు డీఆర్‌డీఓ నర్సింగ రావ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. మండల అధికారులు ఉపాధి హామీ పనుల నిమిత్తమై కూలీలు చేస్తున్న పనితీరును పని దినాలు గుర్తించి వారికి డబ్బులు పడే విధంగా చర్య తీసుకోవాలన్నారు. ఎండాకాలంలో అధిక ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందువలన కూలీలకు సదుపాయాలు కల్పించి టెంటులు, తాగునీరు అందుబాటులో ఉంచి వారిని చూసుకోవాలని అధికారులకు సూచించారు. అదే విధంగా ఉపాధి కూలీలకు ఓ ఆర్ సి ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది గ్రామ సెక్రటరీ తులసి కుమార్ , ఫీల్డ్ అసిస్టెంట్లు మేటీలు ,కూలీలు ,తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ప్రజలు జాగ్రత్తగా ఉండాలి : కలెక్టర్ బి ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



జిల్లాలో వచ్చే ఐదు రోజులు తీవ్రమైన వడగాలులతో పాటు ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో 45 డిగ్రీలకు చేరుకునే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బి. యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు అవసరమైతే తప్ప ఎండలో బయటకు వెళ్లరాదు అన్నారు. అత్యవసరంగా వెళ్లాల్సి వస్తే తలకు టోపీలు, రుమాలు పెట్టుకోవాలని, గొడుగులు సైతం వినియోగించాలన్నారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా రోజుకు కనీసం ప్రతి ఒక్కరూ ఐదు లీటర్ల మంచినీటిని తాగాలని సూచించారు. వేసవిలో అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయకూడదని, ఒకవేళ వెళ్లాల్సి వచ్చిన తెల్లవారుజామున బయలుదేరేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. నలుపు, ముదురు రంగు, మందంగా ఉండే దుస్తులు కాకుండా తెలుపు, లేత రంగు, వదులుగా ఉండే దుస్తులు ధరించాలి అన్నారు. కాఫీలు టీలను ఎక్కువ వేడి సమయంలో తాగరాదని, మజ్జిగ, కొబ్బరి బోండాలు తాగడం ఆరోగ్యానికి శ్రేయస్కరమని తెలిపారు. చిన్నారులు ఎండలో ఆడుకోవడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు వారిని కనిపెట్టుకొని ఉండాలన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వారి శరీరాన్ని చల్లటి తడిగుడ్డతో శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీల కంటే తక్కువ స్థాయికి వచ్చేవరకు తుడుస్తూ ఉండాలన్నారు.వడదెబ్బకు గురైన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని పేర్కొన్నారు. వీరికి చికిత్స అందించేందుకు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు నీడ కల్పించడమే కాక తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు.వృద్ధులు ఎండతో ఇబ్బంది పడకుండా నీడ పట్టునే ఉండేలా చూసుకోవాలని వివరించారు.

బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించండి : సీఐటీయూ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని దాని మిత్ర పక్షాలను ఓడించి,ఇండియా కూటమి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకటస్వామి, వీవీ నరసింహా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు, స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన పార్లమెంట్ ఎన్నికలు కార్మిక వర్గ కర్తవ్యం అనే అంశంపై నిర్వహించిన జిల్లా సదస్సులో వారు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల జీవితాలతో చెలగాటమాడి, ప్రశ్నించిన కార్మిక వర్గాన్ని అణచివేసి నిరంకుశంగా వ్యవహరిస్తున్న బిజెపిని దాని మిత్రపక్షంలో ఓడించాలని, లౌకిక కూటమి ఐన ఇండియా కూటమిని గెలిపించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు, గత పది సంవత్సరాల బిజెపి పాలనలో కొత్తగా ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు ఏర్పాటు చేయకపోగా ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటు శక్తులకు అమ్మారన్నారు, నవరత్నాలు వంటి ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో పెట్టుబడుల ఉపసంహరణ చేశారని విమర్శించారు, కార్మిక వర్గం ఉపయోగించే నిత్యవసర అవసరాలను విపరీతంగా పెరిగాయని కానీ కార్మికుల ఆదాయం మాత్రం పెరగడం లేదని విమర్శించారు కార్మికులకు ప్రశ్నించే హక్కు లేకుండా 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా చేసి కార్మికుల యొక్క ప్రయోజనాలు కాలరాశారని ఆవేదన వ్యక్తం చేశారు, గత పది సంవత్సరాల బిజెపి పాలన సంపదను కేంద్రీకరించి కార్మికుల మధ్య అసమానతలు విపరీతంగా పెంచిందన్నారు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ స్కీం వర్కర్లకు, ఉద్యోగ భద్రత కల్పించకుండా కనీస వేతనాలు పెంచకుండా వారినీ శ్రమ దోపిడికి గురి చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తారు కార్మికులకు సంఘాలు పెట్టుకునే హక్కు లేకుండా కఠిన నిబంధనలను తెచ్చి కార్మిక వర్గ ప్రజాస్వామ్య హక్కులను కాలరాసిందన్నారు,కార్మిక వర్గ సమస్యలపై వారు సంఘటితం కాకుండా వారి మధ్య విద్వేషాలు పెంచి విభజన రాజకీయాలకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు, కార్మిక వర్గం కులాలు మతాలు ప్రాంతాలకు అతీతంగా బిజెపి దాని మిత్రపక్షలను ఓడించి లౌకిక కూటమి అయిన కాంగ్రెస్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ సదస్సులో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ నాయకులు వెంకటేశ్వర్లు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గట్టన్న పట్టణ అధ్యక్షుడు రాజేష్ రంగన్న రామకృష్ణ కళ్యాణ్ సుధాకర్ పరుశురాం జయన్న బతుకన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటాం: ఎమ్మెల్యే

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



తెలంగాణ గొంతుకై ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ 2001లో ఉన్న శూన్యం లాంటి వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బీఆర్ఎస్‌ను కేసీఆర్ ఏర్పాటు చేశారని అన్నారు. కేసీఆర్ నడిపిన తెలంగాణ ఉద్యమం దేశంలోని అనేక రాష్ట్రాలకు, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామిక ఉద్యమాలకు ఒక దిక్సూచిగా, ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ తల్లికి నివాళులర్పించి అనంతరం ఎమ్మెల్యే జెండా ఆవిష్కరణ చేసారు. తెలంగాణ ప్రజల సహకారంతోనే రాష్ట్రం సహకారమయిందని, పార్టీ తరపున ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేమన్నారు. సమైక్యవాద శక్తుల కుట్రలను ఛేదించి తెలంగాణ ప్రజల గొంతుకను అన్ని చట్టసభల్లో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) వినిపించిందని చెప్పారు. సాధించుకున్న తెలంగాణకు సరైన నాయకత్వం కేసీఆర్‌దే అని 2014లో తమ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారని చెప్పారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు, అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేశామని వెల్లడించారు. తెలంగాణలో సాధించిన ప్రగతిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలన్న ఒక సదుద్దేశంతో పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చి జాతీయ పార్టీగా రూపాంతరం చెందిందని తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా వంటి రాష్ట్రాల్లో బీఆర్ఎస్‌కు అద్భుతమైన స్పందన లభించిందని వెల్లడించారు. అయితే దురదృష్టవశాత్తు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అనుకూల ఫలితాలు రాలేదని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తలపెట్టిన ఏ పనినైనా వదలకుండా ముందుకు తీసుకుపోయిన చరిత్ర గత రెండున్నర దశాబ్దాలలో ప్రజలందరికీ తెలుసన్నారు. బోధించు, సమీకరించి, పోరాడు అనే అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఒంటపట్టించుకుని ముందుకు నడుస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలందరికీ,తమకు మద్దతుగా నిలబడిన తెలంగాణ ప్రజలంద"రికీ ధన్యవాదాలు తెలిపారు. విజయాలకు పొంగిపోము, అపజయాలకు కృంగిపోమనేలా తమ ప్రస్థానం సాగుతుం దని,భవిష్యత్తులోనూ ప్రజల కోసం మాట్లాడుతూనే ఉంటాం..కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణకు ఒక గొంతుక ఉండటం అవసరమని, తెలంగా ణకంటూ ఉన్న ఒక ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడిం చారు.తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అన్న జయశంకర్ సార్ మాటలు ఎప్పటికీ వాస్తవంగా నిలుస్తాయన్నారు. తెలంగాణ ప్రజల కోసం, వారి ఆకాంక్షల కోసం పోరాడిన గులాబీ దండుకు, ప్రాణాలు అర్పించి తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన వందలాదిమంది తెలంగాణ అమరవీరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజలందరికీ రుణపడి ఉంటామని, కేసీఆర్ చూపిస్తున్న బాటలో మరోసారి పునరంకితం అవుతామని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థిని స్రవంతి ఫలితాల పట్ల మండల ప్రజలు హర్షం

నవతెలంగాణ - గట్టు



గట్టు మండలంలోని బల్గేర గ్రామానికి చెందిన పూజారి శ్రీనివాసులు సుచిత్ర దంపతుల తనయురాలు స్రవంతి వనపర్తి జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 440/437 మార్కులతో అత్యధిక ఫలితాన్ని సాధించడంతో గట్టు మండల అధ్యక్షుడు బల్గేర ఏసన్న ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రి బాయ్ పూలే వారసురాలు పూజారి శ్రీనివాసులు సూచిత్ర దంపతుల కూతురు స్రవంతి ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బల్గేర ఏసన్న మాదిగ ,తట్టే మహేష్ జిల్లా బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కలిసి శాలువాతో పాటుగా పూలమాలతో పాటుగా స్వీట్లు తినిపించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీ ఎస్ గట్టు మండల అధ్యక్షుడు బల్గేర ఏసన్న మాట్లాడుతూ....విద్యార్థిని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో స్రవంతి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించడం అంటే గట్టు మండలానికే కాదు యావత్తూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఆదర్శం విద్యార్థిని స్రవంతి అని అన్నారు.దేశంలోని యావత్ ఉపఖండాలలో పెద్ద ఖండం ఆసియా ఖండం,అలాంటిది ఆసియా ఖండంలో అక్షరాస్యతలో వెనుక బడిన గట్టు మండలం నుండి స్కాలర్స్ కళాశాల లెక్చరర్లు,విద్యార్థిని తల్లితండ్రులు విద్యార్థిని స్రవంతి కి చదువు పట్ల భోధన పట్ల అందించిన ప్రోత్సాహం వెలకట్టలేనిదన్నారు.గట్టు మండలం అంటే తెలంగాణ రాష్ట్రంలో అక్షరాస్యతలో వెనుకబడిన మండలం కాదు,పాలకుల కుట్రలవల్లే ఈరోజు విద్యార్థిని విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని అన్నారు.గట్టు మండలంలోని అన్ని గ్రామాల్లోని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులను నియమించినట్లయితే ఈరోజునా గట్టు మండల విద్యార్థులు మరొక జిల్లాలో చదువుకునే ఆస్కారం వుండదని అన్నారు.ఏది ఏమైనా గట్టు మండల విద్యార్థులు చదువులో ముందంజలో వెళ్తున్న సమయంలో ఎమ్మార్పీఎస్ గట్టు మండలం తరపున ప్రోత్సహించడం మా లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తట్టే మహేష్,ఎమ్మార్పీఎస్ ఉద్యమ సీనియర్ నాయకులు బల్గేర ముక్కేరన్న బల్గెర పూజారి బతులయ్య,పూజారి నాగరాజు, సుమిత్ర, సామేలు,చెన్నయ్య,చిన్న బాజారి,తిమ్మప్ప,దావీదు తదితరులు పాల్గొన్నారు.

ప్రవీణ్ కుమార్ నీచమైన రాజకీయాలు



నవతెలంగాణ - గట్టు

ప్రవీణ్ కుమార్ నీచమైన రాజకీయాలు, లాలూచీ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. గట్టు బిఆర్ ఎస్ అధినేత కేసీఆర్ కంటే నియంతల ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యవహరిస్తున్నారని బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బండారి ఎస్ రాజు అన్నారు. శనివారం ఆయన గట్టు మండలంలోని పలు గ్రామాలలో పర్యటించార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుజన్ సమాజ్ పార్టీ నాగర్ కర్నూల్ అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ చేయడానికి చివరి నిమిషం వరకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రయత్నం చేశారని విమర్శించారు. ప్రవీణ్ కుమార్ కు చేతనైతే క్షేత్రస్థాయిలో పోరాడాలని అన్నారు. కాంగ్రెస్,బిజెపి లాంటి పెద్ద పార్టీల అభ్యర్థుల నామినేషన్ తిరస్కరణ చేయడానికి ఎందుకు ప్రయత్నం చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల గెలుపుకు ప్రవీణ్ కుమార్ కృషి చేస్తున్నాడని అన్నారు.బహుజన్ సమాజ్ పార్టీని చూసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భయపడుతున్నారని విమర్శించారు. క్షేత్రస్థాయిలో మా పార్టీకి బలం లేకపోవచ్చు కానీ బ్యాలెట్ బాక్స్ లలో మా బలం చూపిస్తామని అన్నారు. కాంగ్రెస్, బిజెపి లాంటి పార్టీల జోలికి వస్తే ఏం చేస్తారో ప్రవీణ్ కుమార్ కు బాగా తెలుసని అన్నారు. అందుకోసమే బిఎస్పి మీద పడి ఏడుస్తున్నారని అన్నారు. ప్రవీణ్ కుమార్ నీచమైన రాజకీయాలు, లాలూచీ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. పార్టీ అభ్యర్థి బీసమొల్ల ఏసేపుకి పూర్తి మద్దతు ఇచ్చి గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజు మేషకు చింటూ, తదితరులు పాల్గొన్నారు

బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయండి మహాప్రభో

- నీలహళ్లి-పాతపాలెం గ్రామాల మధ్య ఉన్న వాగు బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తి
- ప్రయాణికులకు తప్పని తిప్పలు
- నిద్రావస్థలో బ్రిడ్జి నిర్మాణ కాంట్రాక్టర్
- నిధులు వస్తే పనిచేస్తావని కాంట్రాక్టర్ సమాధానం
- ఈ విషయంపై తర్వలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం
- నీలహళ్లి గ్రామస్తులు



నవతెలంగాణ - ధరూర్

ధరూర్: మండల పరిధిలోని నీలహళ్లి గ్రామ సమీపంలో ఉన్న వాగు బ్రిడ్జి వంతెన పనులు ముందుకు సాగడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈరోజు వాగు బ్రిడ్జి నిర్మాణం పనులను నీలహళ్లి గ్రామ ప్రజలు పరిశీలించారు. కాంట్రాక్టర్ ని చరవాణి ద్వారా వివరణ అడుగగా ఇప్పటికే చేసిన పనులకు నిధులు మంజూరు కాలేదని నిధులు ఆలస్యం అవుతుండడంతో పనులు నిలిపివేశామని కాంట్రాక్టర్ పొంతన లేని సమాధానం ఇస్తున్నారని తెలిపారు.ఏది ఏమైనా వచ్చే వర్షాకాలం నాటికి వాగు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోతే రెండు గ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీనిపై ప్రభుత్వం మరియు జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం పనులు ముందుకు సాగే విధంగా చర్యలు చేపట్టాలని నీలహళ్లి గ్రామ ప్రజలు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చిలుక మునేప్ప ,కృష్ణమూర్తి ,విజయేంద్ర, రఫీ,నాగరాజు, ఆంజనేయులు, పాండు, సాయిబాబు, బుల్ల వీరన్న, మేకల కర్రెప్ప,లైట్ సాయన్న, గురు వీరన్న,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
ఆదివారం | ఏప్రిల్ 28, 2024 | www.navatelangana.com



కర్ణాటకలో మక్తల్ ఎమ్మెల్యే ప్రచారం

నవ తెలంగాణ - ఊట్కూర్

గుల్బర్గా పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాధాకృష్ణ తరఫున కర్ణాటక రాష్ట్రంలోని పంక్లా పూర్ ఇడ్లూర్ జేగిరం గొల్ల కర్ని తదితర గ్రామాలలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో నెలకొన్న సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వంశీచంద్ రెడ్డి గెలిపించండి



నవతెలంగాణ -మక్తల్

మక్తల్ నియోజవర్గంలో మాధవార్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ జి.లక్ష్మారెడ్డి మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

వేసవి సెలవులలో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు : డీఈవో



నవతెలంగాణ-నారాయణపేట రూరల్

వేసవి సెలవులలో 24 ఏప్రిల్ నుండి 11 జూన్ 2024 వరకు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి మొహమ్మద్ అబ్దుల్ గని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నారాయణపేట జిల్లాలోని కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని డీఈవో తెలిపారు. వేసవి సెలవులలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి తరగతులు నిర్వహిస్తే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఈఓ మహమ్మద్ అబ్దుల్ గని హెచ్చరించారు.

మద్యం పట్టివేత



నవతెలంగాణ - మక్తల్

టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో అక్రమంగా తరలిస్తున్న 77.88 లీటర్లు, రూ.47,040 విలువ గల లిక్కర్ పట్టివేత మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బి.భీమేష్ తండ్రి శరణప్ప మద్వార్ గ్రామానికి చెందిన వ్యక్తి 60.6 లీటర్ల లిక్కర్ వాటి విలువ రూ.29,760 ఉంటుందని మాద్వార్ గేట్ దగ్గర టాస్పోర్ట్ పోలీసులు పట్టుకొన్నారు. బుడ్డబోయి నాగేష్ తండ్రి చంద్రప్ప మద్వార్ గ్రామానికి చెందిన వ్యక్తి 17.28 లీటర్ల లిక్కర్ వాటి విలువ రూ.17,280 లిక్కర్ పట్టుకొని పోలీస్ స్టేషన్‌లో అప్పగించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా మద్యం తరలిస్తున్న భీమేష్, నాగేష్‌లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు ఎవరు అక్రమంగా మద్యం నిల్వ ఉంచరాదు. తరలించరాదని చెప్పారు. ఒకవేళ అక్రమంగా మద్యం తరలిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

అల్లాఉద్దీన్‌కు శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని పగిడిమర్రి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి.అలీమ్ బంధు అయినా అల్లావద్దీన్ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పగిడిమారి గ్రామానికి వచ్చి మృతి దేహం దగ్గర శ్రద్ధాంజలి ఘటించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

- వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్



నవతెలంగాణ-కోస్గి

పార్లమెంటు ఎన్నికలలో ఓటు వేసేందుకు వచ్చే ప్రతి ఓటరుకు మౌలిక వసతులు కల్పించాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తొగాపూర్, నాచారం పోలింగ్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్లో తాగునీటి వసతి, వ్యక్తిగత మరుగుదొడ్లు, మొదలైనవి కచ్చితంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఓటర్ స్లిప్పులను జాగ్రత్తగా పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ హర్షవర్ధన్ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి



నవతెలంగాణ- నారాయణపేట రూరర్

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతపై, భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహిస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తిమ్మారెడ్డి తెలిపారు. నారాయణపేట మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన కొల్లంపల్లి, లింగంపల్లి గ్రామాలలో శనివారం కేంద్రం సాయుధ పోలీసు బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ తిమ్మారెడ్డి మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక గ్రామాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, నర్వ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

ఏళ్లైనా చౌక ధర దుకాణం కరువు

- బియ్యం పొందాలన్న 14కిలో మీటర్ వెళ్లాల్సిందే
- ప్రతి నెల ఇబ్బంది పడుతున్న ప్రజలు





నవ తెలంగాణ - ఊట్కూర్

చౌక ధర దుకాణాల నుండి ప్రజలకు ఉచితంగా బియ్యం సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం అంటున్న మరో పక్క ప్రభుత్వం సరఫరా చేసే బియ్యం కోసం తీసుకోవాలన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్న సంఘటన మండల పరిధి లోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. గ్రామంలో దాదాపు 110 కుటుంబాలు ఉన్నాయి. వాటిలో 650 జనాభా ఉంటున్నారు. గ్రామస్తులు ప్రతినెల ప్రభుత్వం సరఫరా చేసే బియ్యం పొందాలన్నా 14 కిలోమీటర్లు దూరం వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నది. బియ్యం ఉచితంగా ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాగిడిపల్లి గ్రామ ప్రజలకు మాత్రం కొనుగోలు చేసి తినే విధంగా మారింది కారణం గ్రామంలో చౌక ధర దుకాణం లేకపోవడంతో ప్రతినెల ప్రభుత్వం నుండి సరఫరా అయ్యే బియ్యం తీసుకోవాలన్న పక్కన గ్రామమైన కొల్లూర్ గ్రామంలోని చౌక ధర దుకాణం నుండి బియ్యం తీసుకునే పరిస్థితి నెలకొన్నది. కొల్లూర్ గ్రామానికి వెళ్లాలన్న దాదాపు 14 కిలోమీటర్లు దూరం వెళ్లాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు బియ్యం తీసుకోవాలన్న ఆటోకు లేదా సొంత ద్విచక్ర వాహనంలో వెళ్లి బియ్యం తీసుకునే పరిస్థితి నెలకొన్నదని వాపోతున్నారు. కొల్లూరు గ్రామానికి వెళ్లి రావాలన్న దాదాపు 40 నుండి 60 రూపాయలు ఖర్చు అవుతున్నాయని వాపోతున్నారు. నాగిరెడ్డిపల్లి గ్రామం పుట్టినప్పుడు నుండి ఇదే పరిస్థితి ఏర్పడిందని పేర్కొంటున్నారు. ఇబ్బందులు పడుతున్న విషయం ప్రతిసారి గ్రామానికి వచ్చిన ప్రజాప్రతినిధులకు అధికారులకు అనేకసార్లు వినిపించిన స్పందన మాత్రం నీటికి లేదని పేర్కొంటున్నారు. ప్రతి నెల ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసి బియ్యం తీసుకోవాలన్న ప్రజలు ఇబ్బంది పడుతున్న పాలకులు మాత్రం తమ ఇబ్బందులను గుర్తించి సమస్య పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. అనేక ప్రభుత్వాలు మారుతున్న తమ గ్రామంలో మాత్రం చౌక ధార దుకాణం మంజూరు కావటం లేదని గ్రామస్తులు బాధగా పేర్కొంటున్నారు. గుర్తించి గ్రామంలో చౌక ధర లేకపోవటంతో ప్రజలు ప్రతి నెల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాటిని గుర్తించి జిల్లా ఉన్నతాధికారులు పాలకులు గ్రామంలో చౌక ధర దుకాణం ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చౌక ధర దుకాణం ఏర్పాటు చేయాలి..



ప్రతినెల ప్రభుత్వం సరఫరా చేసే ఉచిత బియ్యం తీసుకోవాలన్న గ్రామస్తులు సంవత్సరాల తరబడి ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం వెంటనే స్పందించి తమ గ్రామంలో చౌక ధర దుకాణం ఏర్పాటు చేసి గ్రామస్తులకు చౌకదార దుకాణం నుండి ప్రభుత్వం సరఫరా చేసే సరుకులను అందే విధంగా చూడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు

– గోవింద్ గౌడ్, వినియోగదారుడు

ఉపాధి కూలీలకు వేసవి అలవెన్స్ కలిపి కూలీని చెల్లించాలి

- రోజు కూలి 600 రూపాయలకు పెంచాలి
- ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఏ.సలీమ్



నవ తెలంగాణ - ఊట్కూర్

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వేసవి అలవెన్స్ 50శాతం కలిపి కూలీలు చెల్లించాలని రోజు కూలి రూ.600 పెంచాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఏ.సలీం అన్నారు. మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఎన్ఆర్జీఎస్‌లో పనిచేస్తున్న కూలీల దగ్గరికి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.సలీమ్, జిల్లా సహాయ కార్యదర్శి కే.మల్లేష్ గ్రామ అధ్యక్షులు లొడ్డతమ్మప్ప, పిరికి రాము, దోలీమీ తమ్మప్ప, ఎల్లప్ప, పరిశీలించారు. కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పనిచేస్తున్న కూలీలను ఉద్దేశించి ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సలీమ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ వేసవిలో తీవ్రంగా 45డిగ్రీల వేసవి ఎండ తీవ్రత ఉన్న రోజుల్లో కూలీలు పనిచేస్తూనే ఉన్నారన్నారు. ఫీడర్ ఛానల్ మట్టి తీయడం కోపులు వేయటం కంప తొలగించటం తదితర పనులను వేసవి ఎండ తీవ్రతను లెక్కచేయకుండా పనిచేస్తున్నారన్నారు. కూలీలకు పని స్థలంలో తాగునీరు, టెంట్లు, ఓఆర్ఎస్, మెడికల్ కిట్ సమకూర్చటం లేదన్నారు. రోజు పని చేస్తున్న కొలతల ప్రకారంగా కూలి 80 నుండి 100 రూపాయల చొప్పున వస్తుందన్నారు. కూలి గిట్టుబాటు కావటం లేదని ఆరోపించారు. రోజు కనీసం కూలి రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏడాది పొడుగునా జాబు కార్డు ఉన్న ప్రతి వారికి 200రోజులు పనులు కల్పించాలన్నారు. ప్రభుత్వం పనులు గ్రామాల్లో కల్పిస్తామని చెప్పున్నా హైదరాబాద్, బొంబాయి, బెంగళూరు తదితర రాష్ట్రాలకు వలస వెళ్తూనే ఉన్నారు. వలస కూలీలు మరణించిన ప్రభుత్వం ఎలాంటి భీమ చెల్లించడం లేదన్నారు. పెద్దజెట్రంలో వలస కూలీ చనిపోయిన ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం చేయలేదన్నారు. కూలీలందరికీ సహజ మరణం, 5లక్షలు ప్రమాద బీమా 10లక్షలు భూమిలేని వ్యవసాయ కూలీలకు, జాబ్ కార్డు ఉన్న ప్రతికూలికి వర్తింపజేయాలన్నారు. గ్రామాల్లో పనులు జరుగుతున్న దగ్గరికి జిల్లా మండలాధికారులు పర్యవేక్షణ జరుపుతున్న కనీస వసతులు కల్పించలేకపోయారన్నారు. సమస్యలను ఏ కరువు పెట్టిన నేటికీ నీటి వసతి టెంట్లు పనిముట్లు ఇవ్వలేదన్నారు. పనిచేసిన కూలీలందరికీ ప్రతివారం కూలీని ఇవ్వాలన్నారు. సాంకేతిక కారణాలవల్ల వందలాదిమంది కూలీల వేతనాలు చెల్లించడం లేదన్నారు. సాంకేతిక సమస్యలను పరిష్కరించి పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలన్నారు.

మేటీలు, క్షేత్ర సహాయకులకు తగిన పని వేతనాలు ఇవ్వడం లేదన్నా రు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి ప్రతిఏటా నిధులు తగ్గించడం వల్ల పథకాన్ని రద్దు చేసే కుట్రలో భాగంగా ఇది కొనసాగించడం సబబు కాదన్నారు. నిధులు పెంచి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీల సమస్యలను తక్షణమే పరిష్కరించని పక్షంలో మండల, జిల్లా కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం క్షేత్ర సహాయకులు ఆంజనేయు లు, మేటీలు దాసరి పద్మ తోక ఆంజనేయులు, చిన్న నరసింహులు, ఖయ్యూం, రమేష్, వెంకటయ్య, కూలీలు సత్యమ్మ అనంతమ్మ, రాజమ్మ నరసింహారెడ్డి, బాబు డిమాండ్లు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఉపాధి చట్టం పకడ్బందీగా అమలు చేయాలి : ఏఐపీకేఎంఎస్



నవ తెలంగాణ- నారాయణపేట రూరల్

మండుటెండలో ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్న ఉపాధి కూలీలకు రోజు కూలి రూ.600 ఇవ్వాలని, ఉపాధి హామీ పనిచేస్తున్న జాబు కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి 200 రోజులు పని కల్పించాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. నారాయణపేట మండలం జిలాల్ పూర్, ఏక్లాస్ పూర్, భైరం కొండ, గ్రామాలలో ఉపాధి కూలీ పని చేస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు మంచినీళ్లు, టెంట్లు, గడ్డ పారలు, గంపలు, వైద్యం కిట్టు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పని చేస్తున్న కూలీలకు వారం వారం ఉపాధి కూలీ డబ్బులు ఇవ్వాలని కొలతలు లేకుండా కూలి డబ్బులు రోజు ఒక్కరికి రూ.600 ఇవ్వాలని, పెండింగ్ డబ్బులు వెంటనే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ఉపాధ్యక్షులు వెంకట్రాములు, సహా కార్యదర్శి హాజీ, ఐఎఫ్టీయూ జిల్లా నాయకులు బాలు, అంజప్ప, నరసమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

హార్ట్ బీట్ డాన్స్ స్టూడియో ప్రారంభం



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో ప్రతిభ ఉన్నత పాఠశాలలో శనివారం హార్ట్ బీట్ డాన్స్ స్టూడియోను జిల్లా కాంగ్రెస్ నాయకులు సంగిరెడ్డి సూర్యమోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పోలేమోని రాజశేఖర్ మాట్లాడుతూ వేసవి సెలవుల కారణంగా చిన్నపిల్లలు, విద్యార్థులకు డాన్స్ సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలు వేసవి సెలవులను వృధా చేసుకోకుండా డాన్స్ సమ్మర్ క్యాంపును వినియోగించుకొని కొందరు విద్యార్థులు తమ డాన్స్ ప్రతిభను మరింత వెలికి తీసి భవిష్యత్తులో మంచి డాన్సర్‌గా ఎదిగే స్థాయికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటేకొండ ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, రామకృష్ణ, టైసన్ రఘు, కుమ్మరి రాజు, బాల్ రెడ్డి, కుర్వ గోవర్ధన్, అశోక్, పవన్ కుమార్, మహమ్మద్ సాదిక్ అన్వర్, కన్నా, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల అందజేత



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మారెడమాన్ దీన్నే గ్రామంలోని ఎర్ర కుంట లో ఒండు మట్టి తొలగిస్తున్న ఉపాధి కూలీలకు శనివారం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ జెట్టి నాగరాజు కాంగ్రెస్ నాయకులు దస్తగిరి ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ జెట్టి ధర్మరాజు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా ఉపాధికు వచ్చే కూలీలు ఉదయం త్వరగా వచ్చి కూలీ పనులు చేసుకొని వెళ్లిపోవాలని ఆయన ఉపాధి కూలీలకు సూచించారు. ఉపాధి కూలీలు బధ్య నాయక్, పార్వతమ్మ లక్ష్మి పర్వతాలు, రానమ్మ తదితరులు ఉన్నారు.

గుర్తుతెలియని వృద్ధురాలు మృతి



నవతెలంగాణ- కోస్గి

కొంతకాలంగా ఆర్టీసీ బస్టాండ్‌లో భిక్షాటన చేస్తూ జీవనం గడుపుతున్న గుర్తుతెలియని వృద్ధురాలు వడదెబ్బ తగిలి శనివారం మృతి చెందిందని ఎస్సై శేఖర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బస్టాండులో ఆవరణలో బిక్షారణ చేస్తూ జీవనాన్ని గడుపుతుండేది. బస్టాండు ఆవరణలో చెట్ల కింద ప్రతిరోజు ద్విచక్ర వాహనాలను నిలుపుతారు. కొంతమంది ప్రయాణికులు ద్విచక్ర వాహనాలను తీసుకువెళ్లే క్రమంలో మహిళా ఎండలో పడి ఉండడం చూసి కోస్గి ఆర్టీసీ సిబ్బందికి తెలుపగా వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా అప్పటికే వృద్ధురాలు మృతి చెందినట్లు తెలిపారు. వివరాలు తెలియాల్సి ఉందని మున్సిపాలిటీ సిబ్బందితో మృతి చెందిన వృద్ధురాలిని శవాన్ని కోస్గి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని తెలిపారు.

శనేశ్వర స్వామికి తిల తైల అభిషేక పూజలు



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని నంది వడ్డేమాన్‌లో శ్రీ క్రోదినామ సంవత్సరం చైత్రమాసం శనివారం సంకటహర చతుర్థి నాడు శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి భక్తులు తిల తైల అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ శనేశ్వర స్వామి వారు ఈ క్రోధి నామ సంవత్సరంలో నవ నాయకులలో మంత్రిగా ఉన్నారని, ఈరోజు సంకటహర చతుర్థి ప్రత్యేక దినం కావడంతో స్వామివారితో పాటు పరమశివుని, మహాగణపతి స్వామి దర్శనం విశేష ఫలితం భక్తులకు అందుతుందన్నారు. ఈ సంవత్సరంలో శనేశ్వరుని అన్ని రాశుల వారు, అన్ని నక్షత్రాల వారు శనేశ్వర స్వామి దర్శనం, పూజించడం శ్రేష్టకరమన్నారు.

కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వి.గోపాలరావు, గ్రామ ఆలయ కమిటీ సభ్యులు, వీరశేకర్, ప్రభాకర చారి, పుల్ల య్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, జయంత్, గ్రామస్తులు రెవెల్లి శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- బిజినేపల్లి

బిజినాపల్లి గ్రామంలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కరిగెళ్ల దస్తగిరి అనే వ్యక్తి మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని మండల రైతు సమితి అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5వేలు అందజేశారు. ఆయన వెంట మంగి కృపయ్య, మంగి మురళి, గుంపాల రాములు, ముల్గర పరశురాములు, ఆనందు, రిజ్వాను, తదితరులు పాల్గొన్నారు.